జయజయ శంకర



హరహర శంకర

సంపుటి : 1 సంచిక : 4

శ్రీః


# కామకోటి వాణి

శ్రీ శుభకృత్ మార్గశిర మాసం - నవంబర్ - డిసెంబర్ 2022



శ్రీ కంచికామకోటి పీఠం, కాంచీపురము

# భారతదేశ ఆచారవిచారాలు, దేశాభివృద్ధి గురించి నెల్లూరులో ఆర్.ఎస్.ఎస్ శాఖలో శ్రీ.శ్రీ.శ్రీ. శంకర విజయేంద్ర సరస్వతీ స్వామివారి అనుగ్రహ భాషణం



"మనుషులకు దేశభక్తి, దైవభక్తి రెండూ ఉండాలి, ఇంకా అవసరమైతే దైవభక్తి కన్నా దేశభక్తి ముఖ్యము"
– శ్రీ జయేంద్ర సరస్వతీ స్వామివారు.


హిందువుల యొక్క స్వభావం, ఆలోచన ఏమిటి? ఇది ఒక జీవనవిధానం. తాత్కాలికమైన మతం కాదు. శాశ్వతమైన నిరంతరమైన ధర్మము. దీని దృష్టికోణం, దృక్పథం ఎలా ఉంటుంది అంటే అందరినీ మంచిగా చూస్తుంది. చిన్న చిన్న పాటలలో కూడా అనేకమైన భావాలు, వేయి సంవత్సరాల సంఘర్షణలు అనేక వేషభూష సంప్రదాయాలు ప్రకటించారు. అనేక వేష, భూష, భాషలు, అనేక సంప్రదాయాలు వ్యత్యాసాలు ఉండటమనేది సహజసిద్ధంగా ఉన్న విషయం. కాని అనేకమనే పేరుతో మాతృభాషని మనం మర్చిపోవటం దానికి దూరమవటం ఎంత వరుకూ సమంజసం అనేది ఆలోచించాలి. సహనశక్తి అనేది మరీ దూరం వెళ్ళి అసహనం అనేది వస్తే (ఇన్‌టాలరెన్స్) వేరేమాదిరిగా అయిపోతుంది. సహనశక్తి వల్ల ధర్మానికి అనుగుణంగా ఉండే విషయాన్ని మనం స్వీకరిస్తాము. భిన్నత్వములో సమైక్యతను, భేదాలలో అభేదాన్ని చూస్తున్నప్పటికీ బేధమనేది ధర్మానికి మరీ దూరంగా వెళ్ళిపోతే ఆ అభేదం ఆచరించడం కూడా కష్టం. మన ధర్మానికి చెందినవాళ్ళు మనతోనే ఉండాలి, వేరేదారికి వెళ్ళిపోకుండా ఉండాలి అంటే మనం సాత్విక ఆహారం తీసుకుంటూ ఉండి, మంచి ఆలోచనల నుంచి దూరం వెళ్ళకూడదు. మన సంఘంలో కుటుంబ వ్యవస్థ గురించి కూడా ప్రబోధనలు ప్రారంభించి, ఒక సంవత్సరం నుంచీ అది చేస్తున్నారు. ఇలా కుటుంబవ్యవస్థ, మంచిభోజనం, ఆలోచనలు ధర్మానికి అనుగుణంగా ఉండాలన్నది ఒకటి. రెండవది సనాతన హైందవ ధర్మం ముఖ్యమని తెలుసుకొని దీనిలోని పవిత్రత, ప్రాశస్త్యం, ప్రాధాన్యత నేర్చుకోవడం. ఇప్పుడు మతం గురించి చెప్పాల్సిన అవసరం వచ్చింది. మతం గురించి మొదట కుటుంబంలో చెప్పాలి. మనం ఎవరు, ఒక హిందువుగా మన లక్షణాలు ఏమిటి అని చూస్తే – గంగా, యమున, తీర్థాన్ని నమ్ముకోవటం, తిలకధారణ ,నిత్య దీపారాధాన, దీపం వెలిగిస్తూ ఉత్సవాలు, పండుగలు, వేడుకగా చేసుకోవటం. దీపాన్ని ఆర్పి చేయకుండా దీపాన్ని వెలిగిస్తూ జన్మోత్సవ పండుగలు జరుపుకోవటం, అలాగే విగ్రహారాధన అనేది హిందువులకు ఉన్న ముఖ్య విషయం. విఘ్నేశ్వరుడు, శివుడు, అమ్మవారు, సూర్యుడు, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, నవగ్రహ దేవత, ఇష్టదైవం, వారి వంశానికి, సంప్రదాయానికి సంబంధించిన విగ్రహ మూర్తులు, గంగమ్మ, ధర్మశాస్త, కులదైవం, గ్రామదేవత, సప్తమాతృకలు వీరిని పూజించుకోవాలి.

**"బ్రాహ్మీ మాహేశ్వరీ చైవ కౌమారీ వైష్ణవీ తథా**
**వారాహీ చ తథేంద్రాణీ చాముండా సప్తమాతరః"**

సప్తమాతలు కొందరికి కులదైవం. విగ్రహారాధనని నమ్ముకోవటం, వేదం ప్రమాణం అనేది నమ్ముకోవటం శక్తినిస్తుంది. మనకి సందేహాలు, సంశయాలు వస్తే వేదం ప్రథమ ప్రమాణం అని నిశ్చయించి ఆ వేద సందేశాన్ని బట్టి మన జీవితంలో సంకల్పాలు తీసుకోవటం. Deciding factor, Decision making, Direction, Devotion అనే వాటిని మనం వేదం నుంచి తీసుకుంటాం. సత్యము అనుకుంటే ఎక్కడ మాట ఇవ్వాలో ఎలా ఇవ్వాలో అక్కడే ఇవ్వాలి. మాట ఇచ్చేసామని సత్యాన్వేషణ చేస్తే అది ఎక్కడెక్కడికో తీసికెళుతుంది. మాటలని కాపాడటమనేది ముఖ్యం. ఏది మాట్లాడాలో అదే మాట్లాడాలి. కొందరు న్యాయమని చెప్పి కొత్తగా న్యాయాన్ని సృష్టిస్తారు. న్యాయం అనేది వేదం. అంటే శృతి మరియు స్మృతి. దానికి అనుగుణంగా మన ఆచారవ్యవహారాలు పెట్టుకోవాలి. ఏ విషయంలోనైనా దేనికి మాట ఇవ్వచ్చు, ఇవ్వరాదు? అనేది తెలుసుకోవాలి. ప్రతిజ్ఞ పరిపాలన యువతకు చెప్పవలసిన విషయం. ప్రతిజ్ఞ మంచి విషయాలకే చెయ్యాలి. మన శాస్త్ర సమ్మతమైన విషయాలకే ప్రతిజ్ఞ చేయాలి. స్వతంత్రం, ప్రతిజ్ఞ అనేది ధర్మానికి బద్ధమై పనిచేస్తుంది కానీ ధర్మానికి అతీతంగా పనిచేయదు. ధర్మానికి సంబంధించిన విషయంలో పెద్దవారి గౌరవం తగ్గకుండా, శాస్త్ర మర్యాద పాటిస్తూ ప్రతిజ్ఞ చేయాలని యువతకు మార్గదర్శనం చేసి సరైన Direction ఇవ్వాలి. ఇప్పుడు 'స్వతంత్రం' అనే వ్యాధి ఉంది. 1947 సంవత్సరానికి ముందు 'స్వతంత్రం' అనేది ఒక 'మందు'. 1947 సంవత్సరం తర్వాత దాని స్టేటస్ 'మందు' నుంచి మారింది. అనుకూలానికి పనిచేస్తున్న స్వతంత్రం ఇప్పుడు ప్రతికూలానికి పనిచేస్తున్నది. ఆ స్వతంత్రంను స్వ – తంత్రం అని అర్థం చేసుకోవాలి. 'స్వ' అంటే భారతీయుడు, సనాతనుడు, హిందువు. తంత్రం అంటే శాస్త్రం. శబ్దప్రకాశికలో 'తర్కం తంత్రం చ విధుషా' అంటారు. తంత్రం అంటే మ్యాజిక్, లేదా ఏదైనా అన్యాయం చేయడం అనే విధంగా వాడుక అయిపోయింది. మంచిగా త్రోవలో Direct చేయకుండా ఏదో చెడ్డదారిలో చేయడం అనేది తంత్రం అనేస్తున్నారు. 'తంత్రం' అంటే శాస్త్రం, 'స్వతంత్రం' అంటే తన యొక్క శాస్త్రం.

మన భారతీయ శాస్త్రం గురించి చెప్పాలంటే 18 పురాణాలు – విష్ణుధర్మోత్తరం, శివపురాణం, శివరహస్య పురాణం, పద్మపురాణం, కూర్మపురాణం, వాయుపురాణం, విష్ణుపురాణం, ఇలాంటి పురాణాలు ఉన్నాయి. ఉపపురాణాలు, స్థలపురాణాలు కూడా ఉన్నాయి. స్థలపురాణాలు అంటే తంజావూరు, వేదారణ్యము, మాయవరం, తిరుపతి, అరుణాచల మహాత్మ్యము, కృష్ణమహాత్మ్యం, కృష్ణవేణీమహాత్మ్యం

ఇవన్నీ మన హిందూధర్మం యొక్క మార్గదర్శక గ్రంథములు. కొత్తగా ఒక రచయిత కల్పనగా రాసినారు అనేది చదవొచ్చు కాని అది వేదాలకి, పురాణాలకి సమ్మతమా అని సరిచూసుకోవాలి. వాటికి విరోధం లేదంటే దానిని తీసుకోవచ్చు. అందుకని స్వతంత్రం అనే పదానికి మనం వ్యాఖ్యానం చెప్పాల్సిన అవసరం వచ్చింది. అలాగే హక్కులు అంటాం. శాస్త్రం మనకి హక్కులు, అధికారాలు చెప్పింది. ఇక్కడ శాస్త్రం చెప్పిన అధికారానికి యోగ్యత అని అర్థం. ఈయనకి జపం చేయడానికి, దానం చేయడానికి అధికారం ఉన్నది. ఈయనకి దానం పుచ్చుకోవడానికి అధికారం ఉన్నది. ఇంకో వ్యక్తికి




మాట్లాడటానికి లేదా మౌనంగా ఉండటానికి అధికారం ఉన్నది. అంటే ఇక్కడ అధికారానికి qualification అని, యోగ్యత అని సంస్కృతంలో అర్థం ఉంది. అధికారం అంటే అందరినీ మాట్లాడనీయక పోవటం, తను అనుకున్నవిధంగానే వ్యవహరించాలి అనుకోవడం కాదు. మన శాస్త్రం అందరినీ అధికారులను చెయ్యాలి అంటోంది. అధికారులను చెయాలి అంటే అందరినీ గ్రూప్ చేసి అందరికీ పవర్ ఇవ్వాలి అని కాదు, శాస్త్రం అధికారం ద్వారా వారి బాధ్యతలను నిర్వహించే శక్తి, క్షమత, స్తోమత కలిగించాలి. ఒక తండ్రికి అధికారం ఉందంటే ఆ బాధ్యతలని ఆయన నిర్వహించాలి. 'సంఘంలో ప్రచారీ బాధ్యత' అంటే అధికారం కాదు – 'ప్రచారీ దాయిత్యం' అంటారు. అంటే పనిని సేవించటం భగవంతుని సేవించినట్లు. పనినీ, బాధ్యతలని (responsibilities)ని మనం సేవించాలి. అప్పుడు వినమ్రత, వివేకం, సౌజన్యం కనిపిస్తుంది. అందరి యొక్క భాగస్వామ్యం కనిపిస్తుంది. బాధ్యత అనే మాట ఒక సాత్వికమైన శబ్దం. అంటే నియంత్రణ. ఇతరులని నియంత్రించే దానికన్నా మనల్ని మనం ఆత్మ పరిశీలనగా చూపించే వాక్యం ఈ ప్రచారీ అనేది. అందుకని స్వతంత్రం అనే విషయాన్ని వారికి చెబుతూ బాధ్యతలని వారు సరిగ్గా నిర్వహిస్తే కుటుంబవ్యవస్థ మంచిగా ఉంటుంది. రాజ్యాంగ వ్యవస్థ కూడా మంచిగా ఉంటుంది. మన శాస్త్రం హక్కులతో పాటు కర్మయోగం చెప్పింది. 'కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచనా' అంటే మీరు మీ పని చెయ్యండి. ఇంకో వ్యక్తి చేస్తున్నాడా లేదా అని చూడొద్దు. పని చెయ్యడం లేదు కదా ! ఐనా ఆయనకి 10వేలు ఇస్తున్నారు. నేను చేస్తున్నా నాకు ఇవ్వడం లేదు. అలా పరామర్శించటం, విమర్శ చేయటం కన్నా మన పని మనం చెయ్యాలి అనే భావం ప్రజలలో కలిగించటానికి హైందవమనేది కృషి చేసింది. పని చెయ్యకూడదు అని నేర్పలేదు. ఇన్ని రోజులు పనిచేయకుండా ఉంటామని కూడా చెప్పలేదు. పని ఆపమని ఎప్పుడూ చెప్పలేదు. మడి ఆచారం కొద్దీ పూజలు బిడ్డలు పుట్టినప్పుడు కొన్ని రోజులు చేయకూడదు, వేరు సందర్భాలలో చేయకూడదని చెప్తారు. కాని ఎప్పుడు మనం ఏ పని చెయ్యాలో అప్పుడు ఆ పని చేస్తూనే ఉండాలి అని చెప్పిన మతం హైందవమతం, సనాతనధర్మం. అందుకని కర్మయోగం అనేది మతం లోపల నుండి వచ్చిన విషయం. ఫలాన్ని ఎదురు చూడకుండా పనిని చెయ్యాలి అని మనకు భగవద్గీత చెప్పింది. అందుకని సకారాత్మకమైన మతం ఇది. కోపాన్ని ప్రోత్సహించే మతం కాదు మనది, శాంతిని ప్రోత్సహించేది. అందుకని మన మతం యొక్క స్వభావం ఏమిటనేది మనమే చెప్పాలి. ఇతరులను విమర్శించేది, దోషం చెప్పేది కాకుండా

మనలో ఉండే గొప్పతనాన్ని, వ్యక్తిత్వాన్ని చెప్పాలి.


అలాగే మన హిందువులకి వేదం, భగవద్గీత, ఉపనిషత్తులు, పురాణాలు, గో సంరక్షణ, తిలకధారణ, విగ్రహారాధన, ఆధారం. నీరులో దైవత్వాన్ని, అమ్మను చూడటం, తులసీ, బిల్వము, రావి వంటి చెట్లను దైవభావనతో చూడటం మన హిందూ విశ్వాసము. శివ శివ శివ అనిగాని, నారాయణ, నారాయణ అనిగానీ భగవంతుని నామ జపం చెప్పటం మన వ్యక్తిత్వము. ఇండియాకు వచ్చిన స్వతంత్రం, హిందువులకి కూడా రావాలి. అదే మనకు కావలిసినది. స్వతంత్రం అంటే గుడి లోపల అన్నీ నిర్వహించే స్వతంత్రం మనకు ఉండాలి. శాస్త్రం ప్రకారం నిర్వహించే స్వతంత్రం ఉండాలి. గుడి యొక్క సొమ్ములు, ఆస్తులు, కానుకలు ఏవైతే ఉన్నాయో అవి కేవలం ధర్మ ప్రచారానికి ఉపయోగపడాలి. పెద్ద గుడులలో వచ్చే డబ్బు, ఆస్తులని భక్తుల వసతి కోసం ఖర్చుపెడతారు. అది మంచి విషయం. దానితో పాటు గ్రామీణ పంచాయితీల్లో ఉండే వాటికి జీర్ణోద్ధరణ చేయటానికి, కళ్యాణ మండపం కట్టడానికి, గోశాల నిర్వహణ చేయటానికి పూజారుల ఆవాసము, అర్చకుల ఆదాయము ఇవన్నీ కలిపి సమగ్ర గ్రామీణ వికాసము చేయాలి. అప్పుడు ధర్మప్రచారం ఇంకా ఘనంగా జరుగుతుంది. ఎలా secular educationకి government, private, సరస్వతీ శిశువిద్యామందిరం, విద్యాభారతి పని చేస్తున్నాయో అలా అక్షరవిద్యతో పాటు ఆధ్యాత్మవిద్యకి కూడా కొంత మనం ఖర్చు పెట్టాలి. 'పెద్ద బాలశిక్ష' లాగా భారతీయ చరిత్ర, వాల్మీకిమహర్షి, కాళిదాసు, నారదమహర్షి గురించీ చెప్పాలి. (ఒక గుడికి వెళ్ళినాము. 'భువనేశ్వరీ అంబా సమేత మూలస్థానేశ్వరుడు' గుడి. అక్కడ సరస్వతిఅమ్మవారు, తుంబురుడు, నారదుడు, పెద్దపెద్ద విగ్రహాలు పెట్టారు. నారదమహర్షి మొదలగు ఋషుల యొక్క చరిత్ర మన యొక్క శాసకులు ఎవరైతే ఉన్నారో వారు చేసిన ధర్మాలు గురించి కూడా తెలుసుకోవాలి.)

మన చరిత్రలో Social service, human service అనే ఆలోచన లేదు అని, విదేశం నుండి వచ్చినవాళ్ళు 200సం॥కు ముందు పేదవాళ్ళకి సహకారం చెయ్యాలని ప్రారంభించినారు అని కొంతమంది చెప్తున్నారు. కాని శంకరాచార్యుల వారి చరిత్రను చూస్తే చిన్న వయస్సులోనే ఆయన పేదరికం ఉండకూడదని 'కనకధారాస్తోత్రం' చెప్పియున్నారు. 'దేయం దీనజనాయచ విత్తం' పేదవాళ్ళు అవసరమైనవారికి, అవసరమైన సందర్భంలో సహకరించాలి, ఆప్యాయంగా చూడాలి, ఆశ్వాసనం, విశ్వాసం, కల్పించాలి. 'ఏతి జీవంతం ఆనందః నరం వర్ష శతాదపి' అని రామాయణంలో చెప్పినట్లుగా సుఖం అనేది రావాలంటే ఎప్పుడైనా వస్తుంది, కష్టం అంటే మనం భయపడకూడదు. అవకాశం ఉన్నంతగా ఆత్మవిశ్వాసాన్ని కలిగించాలి. ఇలా ఆత్మవిశ్వాసం అందించేది కేవలం మన హిందూమతం. రైతులు, గ్రామీణుల మధ్యలోకి వెళ్ళి పురాణాలు, శాస్త్రాలు అన్నీ చెప్తూ వాటిల్లో ఉన్న ఆత్మవిశ్వాసాన్ని ప్రచారం చెయ్యాలి. ఏదైనా ప్రాంతంలో నీళ్ళు లేక ఆర్థిక కష్టాలు ఉన్నప్పుడు శాస్త్ర ప్రకారం, ధర్మ ప్రకారం, ఆత్మవిశ్వాసంతో ఉండాలి, అని చెప్పి సహాయం చేయడం కూడా ముఖ్యమైన విషయం.

### జనని సంస్కృతం :

సంస్కృత భాషని మనం ప్రచారానికి తీసుకురావాలి. భారతీయ భాషలన్నిటిని కలిపే ఒక సూత్రం సంస్కృతం. పచ్చరంగు, పసుపురంగు, ఎర్రరంగు, పూలు ఉంటాయి. పూలన్నింటిని అరటినారతో కడతాము. మాలగా తయారవుతుంది. అలా తెలుగు, కన్నడ, మలయాళ, తమిళ మొదలైన భారతీయ భాషలన్నిటిని కలిపే భాష సంస్కృతం. గుజరాతి, పంజాబి, బెంగాలి భాషలలో కూడా 35 నుండి 40 శాతం వరకు సంస్కృత సంబంధం ఉంది. అర్థాలు వేరు కావచ్చు. ఇప్పుడు తెలుగులో 'ప్రమాదము' అనే పదానికి ఒక అర్థం ఉంటే తమిళంలో ఇదే పదానికి వేరే అర్థం ఉంది. కాని సంస్కృత శబ్ద సంబంధం, చాలావరకు అర్థ సంబంధం కూడా ఉన్నది. సులభం, శ్లాఘ్యం, సరళం, శీఘ్రం ఇలా చాలా పదాలకి అన్ని భాషలకి సంస్కృతం నుండి 20 నుండి 30 శాతం అర్థసంబంధం ఉంది. 10 నుండి 20 శాతం శబ్ద సంబంధం ఉంది. అందుకని భారతీయ సమైక్యత కోసం సంస్కృతం మూలగ్రంథాల నుండి తెలుసుకోవాలి. ఒక సందేశం ఇక్కడ నుండి అయిదుగురి ద్వారా వెళ్ళి ఆరోమనిషికి చేరేటప్పటికి అది ఉన్నది ఉన్నట్లుగా వెళుతుంది అని చెప్పలేము. ఒక విషయాన్ని ప్రజలకు చేరవేసేందుకు కొన్ని ట్రైనింగ్ కోర్సులు కూడా ఉన్నాయి. వాటిని communication skills అంటున్నారు. ధర్మ సందేశాలను మూలగ్రంథం నుండి తెలుసుకోవటానికి మనకు ఉపయోగపడే భాష సంస్కృత భాష. వేదము, శాస్త్రము, పురాణము, ఉపనిషత్తులు, మంత్రశాస్త్రము, వైద్యశాస్త్రము, సంగీతం, గాంధర్వశాస్త్రము, శిల్పశాస్త్రము, అంతరిక్షశాస్త్రము, గణితము, జోతిష్యము, వాస్తు, మొదలైన వన్నీ సంస్కృత భాషలో ఉన్నాయి కనుక భౌతిక వికాసము, జ్ఞాన సాధనము రెండూ సంస్కృత భాష ద్వారా కలుగుతాయి. కనుక ఈ భాషని మనం రెండు మూడు స్థాయిలలో పరిరక్షించవలసి ఉంటుంది.

కొన్ని సంఘాలు సంస్కృతాన్ని 10 రోజుల్లో 'సంస్కృత ప్రశిక్షణ' అని నేర్పుతున్నారు. సంస్కృతభారతి వారు కూడా నేర్పిస్తున్నారు.



అది మంచి విషయం. సంస్కృత టీచర్లని కూడా తయారు చేయాలి. సంస్కృతంలో ఉపన్యాసం చెప్పేవారు కావాలి. అలాంటి infrastructure అవసరం. ఎట్లా లౌకికంగా రోడ్లు వేయటం, కరెంటు సప్లయి ఇవ్వటం, త్రాగునీరు ఇవ్వటం, చేస్తుంటారో, అట్లా ధర్మానికి కూడా infra-structure సిద్ధం చేయాలి. ధర్మప్రచారం చేయటానికి సంస్కృత, తెలుగు పండితులు, సంగీత కచ్చేరి చేసేవాళ్ళు, గ్రామాలలో మంచి రోజులు చూసి చెప్పేవారు, సిద్ధాంతులు అవసరం. ఏ రోజు విత్తనం వేస్తే మంచిది, ఏ రోజు తలుపు పెడితే మంచిది ఇలాంటివి తెలుసుకోవ టానికి శిక్షకులు కావాలి. నేర్పేవారి సప్లయ్ కావాలి, డిమాండ్ అయితే ఉంది. కొంతకాలం క్రితం తక్కువగా ఉండేది కాని, ఇప్పుడు శ్రద్ధ, ఆసక్తి, ఆకాంక్ష పెరిగింది. ఆకాంక్ష, శంక కలిగినప్పుడు వాటిని విడమర్చి చెప్పేవారు అందుబాటులో ఉండాలి. దాని కోసరం మంచి విద్వాంసులను తయారు చెయ్యాలి. Research project బాగా చదువుకుని విదేశాలకు వెళతారు. అక్కడ మంచి లైబ్రరీ, స్కాలర్ షిప్, flexible లైఫ్ అంటూ ఉండిపోతారు. మన భారతీయ ధర్మము, భారతీయ శాస్త్రము, భారతీయ ఉపదేశాలు అన్నింటి గురించి నిర్దుష్టంగా చెప్పటానికి కొందరు మహాపండితులని, శాస్త్ర పండితులని మనం తయారుచేసుకోవాలి. భారతభూమి, ప్రదేశవిజ్ఞానం ఉన్నవారు గ్రామ వ్యవస్థ, కుటుంబ వ్యవస్థ, ఎలా ఉంది, పూజా పద్ధతులు ఎలా ఉన్నాయి, మన గౌరవం, మర్యాద మొదలగు విషయాలు చెప్పగలిగి ఉండాలి. దేశవ్యాప్తమైన ప్రతిభ కలిగిన వాళ్ళు కావాలి. National outlook ఉండాలి. Regional practices తెలియాలి. వీళ్ళని విత్తనాలుగా వాడితే రేపు వాళ్ళే నేతలు అవుతారు.

స్పోకెన్ సంస్కృతం సంస్కృత భారతిలాగా



సిద్ధం చేసుకోవాలి. టీచర్లు ఎక్కడెక్కడ హిందూ మతానికి సంబంధించిన స్కూల్స్ ఉన్నాయో (సరస్వతీ శిశుమందిర్ వంటి స్కూల్స్) ఆ టీచర్లను కాశీ పంపించటం, పుణ్య క్షేత్రాలు సందర్శనం చేయించటం, వాళ్ళు వచ్చి ఆ భాషతో పాటు భావన కూడా నేర్పించేటట్టు చేయాలి. మన సందేహాలు తీరుస్తూ, తీర్థక్షేత్రాలు ఎలాంటివి వంటి విషయాలు చెప్పాలి. ఇతరులు విదేశాలకి పంపుతారు కాని మనం స్వదేశంలో ఉండే పుణ్యక్షేత్రాలు సందర్శించే అవకాశం వీరికి కల్పించాలి. దేశభక్తి, దైవభక్తి ప్రచారకులుగా వీరిని తీర్చిదిద్దాలి. వాళ్ళు దేశం యొక్క సమైక్యత గురించి రైతులకి, వర్కర్స్‌కి, లేబరర్స్‌కి తెలియజేయాలి. నమ్మకం అనేది ఇంకా పూర్తిగా నాశనం అవలేదు. పెద్దల పట్ల గౌరవం ఉన్నది. ధర్మం పట్ల ఆసక్తి ఉన్నది. కొంతమంది ఇక్కడా అక్కడా ఉంటారు. మనకేమిట్లే ఊరుకో అని ఉంటారు. ఆ స్థితిలో నుంచి ప్రధాన రాజమార్గానికి త్యాగరాజ స్వామివారు చెప్పినట్టుగా 'చక్కని రాజమార్గము' లోనికి తీసుకువస్తే రజోమార్గంలోనికి వాళ్ళు వెళ్ళరు. రాజమార్గమనేది ధర్మమార్గము.

ధర్మానికి పనికివచ్చే రాజమార్గమంటే ఊళ్ళలోని గుళ్ళతో ప్రజలకి సంబంధం ఉండాలి. ప్రజల (భక్తుల) యొక్క అభిప్రాయం కూడా కొంత వినాలి. ప్రజలు అంటే భక్తి కలిగినవారు. నమ్మకం లేనివాళ్ళు, అనుష్ఠానం చెయ్యని వాళ్ళందరినీ కూడా హక్కులనే పేరుతో లోపలికి పంపిస్తే ప్రమాదం అవుతుంది. గుళ్ళని PPP మోడల్‌లో తయారుచేయాలి. వ్యాపారంలో PPP అంటే Public Private Partnership లాగే ప్రభుత్వం, ప్రజలు, పూజారి. ప్రభుత్వం అంటే సర్కారు. ప్రజలు అంటే అక్కడ నిత్యం వచ్చి సేవచేస్తున్నవారు. నిత్యం అక్కడ ముగ్గులు వేసేవాళ్ళకు, పూలు, అగరబత్తీలు, తులసి ఆకులు, బిల్వపత్రాలు, దీపాలకు అవసరమైన నూనె తెచ్చేవాళ్ళకు తగిన గుర్తింపు ఉండాలి. గుడి అభివృద్ధికి ఏమి అవసరమో వాళ్ళ మాట కూడా మనము వినాలి. పూజారి అంటే ధర్మమును చెప్పేవాడు.

## దేవాలయ పరిరక్షణ :

ధర్మానికి అనుగుణంగా అలంకారాలు, సౌకర్యాలు ఉండాలి. అవి శాస్త్రీయంగా ఉండాలి. దానికి దేవాలయ పరిరక్షణలో ప్రభుత్వము, ప్రజలు, పూజారి ధర్మానికి సంబంధించిన ముగ్గురూ కూడా కలుసుకుని దేవాలయాన్ని మన శాస్త్రీయ పద్ధతిలో పైకి తీసుకురావాలి. దానికి విద్యాలయ వ్యవస్థ మంచిగా ఉండాలి. వేదపాఠశాల, శాస్త్ర పాఠశాల, సంగీతపాఠశాల కాని ఉండి వారి కుటుంబ వ్యవస్థ కూడా బాగుండాలి. గుడి అనేది బిల్డింగ్ కాదు. పూజారి ఒక ఎంప్లాయ్ కాదు. అక్కడ ఒక పదిమందికి పని ఇస్తారు అనే యాక్టివిటీ కాదు. అక్కడికి వస్తే శాంతి, చైతన్యం, స్ఫూర్తి, ప్రేరణ, కలగాలి. దానికి మనం ధర్మ ప్రచారం, ధర్మసేవ, ధర్మానుష్ఠానం పెంచాలి. వేద అధ్యయనం, వైదిక పర్యావరణం, వైదిక అనుష్ఠానం (Vedic education, Vedic environment and Vedic practices) అమలుపరచాలి.

ఆచారం, ఉపవాసం చేయటం ఉంటే శక్తి, ఆసక్తి పెరుగుతాయి. ఇప్పుడు అవసరమైన చోట గుడి కడతారు అనే విషయం ఒకటైతే ఫలాన చోట అసలు గుడి అనేది లేదు అక్కడ గుడి కడితే వాళ్ళు పూజలు చేసుకుంటారు అనేది ఇంకొకటి. ఉన్న గుళ్ళల్లో activities ఇంకా పెంచాలి. హరికథా కాలక్షేపము, బుర్రకథ, అష్టావధానము, సహస్రావధానము, తెలుగు సాహిత్యము, వేమన శతకం, కాళహస్తీశ్వర శతకము, సుమతి శతకము, కుమారీ శతకం, కుమార శతకం ఇలా regional language తెలుగులో ఏదైతే భక్తి సాహిత్యాలు ఉన్నాయో, కృష్ణలీలాతరంగిణి, నారాయణ తీర్థులవారి కృతులు, అన్నమాచార్య కీర్తనలు, ఇవన్నీ కూడా గ్రామాల్లోని స్కూల్స్ మరియు కాలేజీలలో పోటీలు పెట్టి ప్రోత్సహించాలి.

ఆహారము ఆచారము, అలంకారము. ఈ మూడింటిలో హిందూ వ్యక్తిత్వం తెలిసేటట్టు మనం పని చేయాలి. సాత్విక

ఆహారము, ఆయుర్వేద ఫుడ్, ప్రసాదాల తయారీ కూడా ప్రచారం చేయాలి. ఈ ఆహారంలో మార్పులు వచ్చి ఎక్కడికో దూరంగా వెళ్ళిపోతే మనస్సు యొక్క ఆలోచన మారిపోతుంది. 'ఆహారశుద్ధౌ సత్త్వశుద్ధిః'. అందుకని సేవాభావము కలగాలంటే భారతీయ ఆహార పద్ధతి ఉండాలి. దానికి ఆయుర్వేద విజ్ఞానంతో కలసిన ప్రయత్నం చెయ్యాలి. అలా ఆయుర్వేద ప్రచార సమితి పెట్టి రైతులకు కూడా ఆయుర్వేద ఋషి విజ్ఞానం నేర్పాలి. ఆయుర్వేదం కేరళలోనే పరిమితమైపోయింది అని అనుకోకూడదు. ఉత్తర భారతదేశంలో లాగా ఇక్కడ కూడా ఆంధ్ర, తెలంగాణాలలో ఆయుర్వేద కాలేజీలు నాలుగైదు ఉన్నాయి. కాలేజీలు ఉన్నా ప్రజల తరపున యాక్సెలరి ఇండస్ట్రీ, మెయిన్ ఇండస్ట్రీకి సహకరించే వాళ్ళు కావాలి. వాళ్ళు పోషకులు కావాలి. రైతుల మధ్యలో



ఆయుర్వేదం గురించి క్విజ్ ప్రోగ్రామ్ చెయ్యడం, ఆయుర్వేద సందర్శనం అనే ప్రోగ్రామ్ ఏర్పాటు చేయటం జరగాలి. రైతులు కూడా కొన్ని కూరగాయలని మంచి క్వాలిటీతో పండించటం ద్వారా మనుష్యుల ఆరోగ్యం బాగుంటుంది. ఈ మధ్య కొత్తగా జనరిక్ మందుల షాపులు పెట్టారు. దేశవ్యాప్తంగా ప్రజల అవసరం కోసం పెట్టినట్లుంది. అదే విధంగా కొంతమంది జనం ఎక్కువ ఆసక్తి కలిగేటట్లుగా ఒక ఎగ్జిబిషన్ గాని, టూర్స్, టూల్స్ గాని చిన్న ట్రైనింగ్ ప్రోగ్రాములు గాని చేస్తున్నారు. ఇక్కడ పంచగవ్యం, గోసంరక్షణ గురించి మంచిగా చెప్తున్నారు. సంఘ కార్యకర్తలు పంచగవ్యం ఎలా తయారు చేయాలి నేర్చుకుంటున్నారు. వారు కొన్ని కంచికి కూడా తీసుకువచ్చి చూపించారు. ఆయుర్వేదం గురించి కూడా దక్షిణభారతదేశంలో వాళ్ళకి తెలియాలి. దానివల్ల ఏమి లాభం వస్తుందంటే – ఏమి తెలియని మనవాళ్ళకి బ్రిటీషవాళ్ళు చెప్పకపోతే ఎడ్మినిస్ట్రేషన్ తెలిసేది కాదు అనే అపోహల్లాంటివి దూరం అవుతాయి. ఎడ్మినిస్ట్రేషన్ మనకు ఎప్పటినుండో ఉంది. కొన్ని రాజకీయ కారణాల వల్ల అది పోయింది.

భారతదేశంలో గ్రామనిర్వహణ అనేది ఒక పెద్ద Economic, Service, Social model. Village management లో Water, Psychology, Food, Temple management లాంటివన్నీ ఉంటాయి. చేతి పనులను (Unorganized sector) కాపాడుకోవాలి. Machine ద్వారా చేసే పనిని వాడుకోవచ్చు కాని మనిషికి ఏపని చేతకాదు అనేది ఉండకూడదు. ఇదివరకు పేపరు పెన్ను లేకుండానే మనసులోనే లెక్కలు వేసేవారు. అలా concentration power, calculation power అనేవి మనిషి యొక్క శక్తి తగ్గకుండా విద్యావిధానం లోనే ఉండాలి. శీఘ్రంగా పనిచేయాలి, Globalగా పనిచేయాలి. ఎంత అవసరమో అంత మనం మిషన్ వాడుకోవచ్చు కాని పక్కింటి వాళ్ళతో మాట్లాడటానికి మనం cell phoneలోనే మాట్లాడితే ఏమౌతుంది – Communication system పాడైపోతుంది. అందుకని మనం విజ్ఞానాన్ని వాడుతున్నప్పుడు directions కూడా ఇవ్వాలి. విజ్ఞానం మంచిపనికి వాడుకోవాలి. ధర్మప్రచారానికి వాడుకోవాలి. మన కుటుంబవ్యవస్థ ఇంకా బలంగా ఉండటానికి వాడుకోవాలి. దీన్ని మనం తప్పుగా వాడుకోకూడదు, లేకపోతే జంతువు చేతికి పూలమాల ఇచ్చినట్లు అవుతుంది. మనదేశంలో మనిషియొక్క యోగ్యతను చూసి అధికారాన్ని ఇచ్చినారు. అభిమానాన్ని పెంచాలి, పంచాలి.

అందరికీ అధికారం ఇస్తే ఏమవుతుంది. అందరూ చేతిలో కర్ర పట్టుకుంటారు, కక్ష పెట్టుకుంటారు. అలాంటప్పుడు ఉన్నతి

అనేది కలగటం కష్టం. అందుకని మనుషులని సిద్ధం చేయకుండా, పరిపక్వతతో తయారు చేయకుండా, మేధోవిలాసం కాకుండా అధికారం ఇవ్వటం తప్పు. పరమాన్నం ఎప్పుడు వడ్డించాలో అప్పుడు వడ్డించాలి. పప్పు, కూర, పులుసు, చారు, అన్నీ వడ్డించిన తరువాత పరమాన్నం వడ్డించాలి. ముందే వడ్డిస్తే ఆ పరమాన్నం యొక్క ప్రభావం తెలీదు, భావమూ తెలీదు. అందుకని అభిమానాన్ని పంచేముందు అధికారాన్ని పంచకూడదు. రాములవారి గురించి ఒకటి చెపుతారు. 'ఆయకర్మణి ఉపాయజ్ఞః సంధృష్టః వ్యయకర్మచిత్' ఆయకర్మణి ఉపాయజ్ఞః అంటే అయోధ్య నిర్వహణకి ఏఏ చోట్ల ఆదాయం ఎలా పెంచాలో బాగా ఆలోచించి నిర్ణయించేవారు. సంధృష్టః వ్యయకర్మచిత్ అంటే గవర్నమెంటు నుండి ఖర్చు పెట్టే సమయంలో 'ఇప్పుడేనా రేపు కూడా సమాజానికి ఉపయోగపడుతుందా' అని చూసి ఖర్చు పెట్టేవారు. అంటే ఆయన ఖర్చులు పెట్టనివారు అని కాదు. ఇప్పుడు మనం ముందు ఖర్చులు పెట్టడం నేర్పిస్తున్నాం. (ఒకాయన పల్లెటూర్లో ఒక పెద్ద పదవిలోనికి వచ్చారంటే పెద్ద కారు కొనాలి అని డబ్బు ఉన్నా లేకపోయినా ఇంటిపైన లోనో, ఆఫీసుపైన లోనో తీసుకుని కారు కొంటారు. కానీ ఆ ఊర్లో దాని వలన ఉపయోగం ఏమిటి అనేది ఆయన చూసుకోవాలి).

అందుకని మనదేశానికి ఏది హితంగా, సౌకర్యంగా ఉంటుందో, నిరంతరంగా మంచి జరుగుతోందో, అలాంటి ఆలోచనా విధానం అవసరం. కాళిదాస కవి చెప్పినట్టు మనం కఠోరమైన వ్యక్తులను కాము. అలా అని పూర్తిగా కారుణ్యము ఉన్నవాళ్ళమూ కాము. భారతీయ సమాజంలో కారుణ్యము, కాఠిన్యము రెండూ సమయాన్ని బట్టి ఉంటాయి అని కాళిదాస కవి చెప్పారు. రెండూ కలసేట్టుగా మనం చూసుకుని వెళ్ళాలి. స్వతంత్రం అనేది ఎంతో కష్టపడితే దొరికింది. ఈమధ్య 1947వ సంవత్సరం గురించి వేరు వేరు రూపంలో ప్రత్యక్షం, అప్రత్యక్షంగా ఎన్నో వ్యాఖ్యానాలు, ఉపాఖ్యానాలు వింటూ ఉన్నాము. దొరికిన ఈ స్వతంత్రాన్ని కాపాడుకోవాలి. అందరికీ కూడా మంచిని చేయ్యాలి. మధ్యలో మార్పులు వచ్చినా మన సమాజం అందరినీ స్వీకరించింది. అందరినీ దగ్గర పెట్టుకుంది. అంటే ఎవ్వరినీ దూరం చెయ్యలేదు. అందరికీ ఈ భావన ఉండాలి. ఒక వైపు నుండీ 'వసుధైక కుటుంబం' అని



చెప్పారు. కానీ 'వసతే కుటుంబం' అని ఇంకొకవైపు అనుకుంటే కుటుంబం అనేది కూడా జరగదు. (వసతే కుటుంబం అంటే నాకే అన్నీ, నేనే అన్నీ, మేమే అన్నీ చేస్తాము అని అనుకుంటే ఈ వసుధైక కుటుంబం అనేది వాస్తవంలోకి రాదు). అందుకని భారతీయ దర్శనం అవసరం. భారతీయ విలువలు అని కొన్ని ఉన్నాయి. వాళ్ళు భగవంతుడిని నమ్ముకున్నవాళ్ళు కావచ్చు, నమ్ముకోని వాళ్ళు కావచ్చు ఎలా ఉన్నా, శాస్త్ర మర్యాదలు పాటించే వాళ్ళు కాకపోయినా ఒక సన్నని రేఖ ఇక్కడ ఉంటుంది. అది ధర్మరేఖ. దానిని అందరూ పాటిస్తూ వచ్చారు. ఇంతవరకు కూడా లక్ష్మణరేఖ, సభ్యత, నాగరికత అంటూనే ఉంటారు. మనం ఒప్పుకోకపోయినా ఎవర్నీ అని తప్పు చెప్పకూడదు. అందరితో కలసి ఉండాలి. అందరితో కలసి పనిచేయాలి. ఓపికతో, నమ్మకంతో, రేపు మంచిదౌతుందనే విశ్వాసంతో పని చేయాలి. వారు కూడా బుద్ధి, మనస్సు మార్చుకుంటారని మనం ఆశిస్తూ పనిచేయాలి. ఇలాంటి సహనశక్తితోనే ఈ దేశం ముందుకు వచ్చింది. అభివృద్ధి చెందింది. సహనశక్తితో పాటు 'సహశక్తి' కూడా ఉండాలి. సహనశక్తి మనలో ఉంది. సహశక్తి ఏమిటంటే అందరూ కలసి పనిచెయ్యటం. Joint Venture అనేది కూడా భారతీయ సమాజంలో అవసరం. Grand understanding – సూక్ష్మంగా అర్థం చేసుకోవటం, ప్రత్యేక అంశంలో అందరూ కూడా కలసి పనిచేయటం, ఒక్కొక్క అంశంలో కూడా పనిచేయటం అనేది ముఖ్యం. అలా కుదరక పోయినా ఒక స్థూలమైన ప్రాకారరూపంలో ఉండే Outer ring roadలో ఐనా మనకు Understanding రావాలి. భారతదేశం ఈరోజు బోలెడు మతనమ్మకాలు ఉన్నా అనేక మంచి విషయాలను సిద్ధాంతంగా పెట్టుకుంది. 18 ఏళ్ళ వయస్సు అనేది ఓటు హక్కుగా ఇచ్చింది. (అది అవసరమా, లేదా? వాళ్ళు ఎంతవరకు దానిని సక్రమంగా వినియోగిస్తారు అనేది వేరే విషయం). అధికారం పంచేసింది. మనిషి కుటుంబం కోసం పనిచేయటానికి ముందే, దేశం గురించి తెలుసుకునే ముందే, అధికారం చేతికి ఇచ్చేయడం జరిగింది. తలుచుకుంటే ప్రధాని వరకు నువ్వే నిర్ణయిస్తావు అని చెప్పి పెద్ద భరోసాతో పెద్ద నమ్మకాన్ని వాళ్ళకు ఇచ్చింది. అందరి చేతికి తాళం ఇచ్చిన తరువాత బయట మనం తలుపు సరిగా మూయకపోతే ఏమవుతుంది ? బయట ప్రపంచాన్ని మనం చూసుకోకపోతే మన దేశం ఏమవుతుంది ?

ఈ దేశంలో 130కోట్ల జనాభా ఉన్నారు. Big Democratic Country అని అంటారు. America వాళ్ళు వాళ్ళ దేశాన్ని Senior Democratic Country అంటారు. Democracy అనేది మన దగ్గర ముందు నుండే ఉంది. చక్రవర్తిగా సర్వాధికారంతో ఉన్న దశరథమహారాజు ఇంకొకరి అభిప్రాయం అడగవలసిన అవసరం లేనప్పుడు కూడా రామ పట్టాభిషేకం చేసేముందు system ప్రకారం, శిష్టాచార ప్రకారం, అందరినీ పిలిచి అభిప్రాయం అడిగారు. నాకు వయసు అయిపోయింది అని చెపుతూ 'నిర్విష్ట విషయస్నేహః స దశాన్తం ఉపేయివాన్ ఆసీదాసన్ననిర్వాణః ప్రతిపార్శ్వరివోషసి' అని చెప్పి మంత్రులను అందరినీ అభిప్రాయం అడిగి 'నా అభిప్రాయం నచ్చిందా లేదా' అని అడిగి తెలుసుకున్నారు. ఆ ప్రేమ, స్నేహం, విశ్వాసం ప్రజలకీ రాజులకీ మధ్యన వున్న సంబంధం. అందుకని ప్రజాతంత్రం అనేది అధికార రూపంలో లేకపోయినా అభిమాన రూపంలో ఉండేది. ఆ కాలం నుంచి రాజులైనా, చక్రవర్తులైనా శాస్త్ర ప్రకారం ప్రజలను పక్కన పెట్టుకుని వారి అభిప్రాయంతో నిర్ణయం తీసుకునేవారు. 'గుహుడుతో కలిపి ఐదుగురము అయినాము' అని అంటారు రాములవారు. అడవిలో గుహుడిని తన సోదరుడిగా పరిగణిస్తారు.

ప్రేమభావం అనేది మన భారతీయ సమాజంలో ఉంది. ఇంత ప్రజాతంత్రం ఉన్న ఈ దేశంలో మనకి దాని వల్ల పెద్దగా బయటదేశం నుంచి ఏ గౌరవం వచ్చింది లేదు. విదేశీయులు వారికి అవసరము ఉన్నప్పుడు వచ్చి పొగుడుతారు, వెళ్ళిపోతారు. అంతేకాని వాళ్ళు మనకి ఇచ్చింది ఏమి లేదు. విదేశీయులు పెద్దగా మన ధర్మానికి గౌరవం ఇచ్చింది కూడా ఏమీ లేదు. ఏదో ఇప్పుడిప్పుడు వాళ్ళ అవసరాలు కూడా ఉన్నాయి కాబట్టి సందర్భాన్ని బట్టి చూసు కుంటుంటారు. ఒకచోటు కాని కుర్చీ కానీ వాళ్ళు ఇవ్వలేదు. 130 కోట్ల మనుషులని ఇక్కడ పెట్టుకొని దేశవ్యాప్తంగా 14, 15 ఎలక్షన్స్ జరిగి, అక్కడక్కడ ముందస్తు ఎన్నికలు స్టేట్స్‌లో నిర్వహించినా వాళ్ళు దానికి ఉపయోగపడరు. లోకమనేది మనకు ఎంత సహాయం చెయ్యాలో అంత చెయ్యలేదు. అందుకు మనం బయటవాళ్ళని 'భవతీ బిక్షాం దేహి' అని అడిగే అవసరం మనకి ఉండకూడదు. (మన శాస్త్రం, మన నమ్మకం, ఒక బ్రహ్మచారి వెళ్ళి 'భవతీ బిక్షాం దేహి' అని అడగాలి అది ధర్మం, సాంప్రదాయం. అప్పుడు వాళ్ళు పప్పు, బియ్యం, వేస్తారు). మనం ఇంకా ఆర్థికంగా, ఆధ్యాత్మికంగా, ఆధునికంగా బలంగా ఉండాలి. అక్కడ ఒక Security Counsel అని ఉంటే దాంట్లో ఒక కుర్చీ వెయ్యాలి. ముందు ఐదుగురు కూర్చున్నారు. ఇంకో కుర్చీ వెయ్యండీ అంటే దానికి సిద్ధంగా లేరు. అంటే ఏమి తప్పు చేసారు Indians. Elections లేని చోటు అని ఇంకెవరికో ఇచ్చారు. కానీ మన దేశంలో ఆడవాళ్ళకి చదువు నేర్పిస్తున్నా, కొత్త విషయాలు పరిశోధిస్తున్నా, అందరికీ అధికారం



వ్యవస్థ ఇవన్నీ కూడా పటిష్టంగా ఉండాలి. దానికి అనుగుణంగా చట్టాలు కూడా ఉండాలి. చట్టాలు అనుసరించి ప్రజలు జీవించాలనేది దేశ నిర్వహణలో ఒక ముఖ్యమైన విషయమైనా, ఆ చట్టమనేది శాస్త్రమును అనుసరించి ఉండాలి. మేము 500 మంది కూర్చున్నాము, ఈ 5, 6మంది చెప్పింది శాస్త్రమంటే కుదరదు. మహాత్ములైన మహర్షులు ఎక్కడ? వీళ్ళు ఎక్కడ ? దీర్ఘదర్శనంతో సంకుచిత భావంలేని త్యాగంతో మహర్షులు చేసిన శాస్త్రాన్ని పక్కన పెట్టేశారు. ఈ రోజు స్వార్థంతో, తాత్కాలికమైన వ్యవహారం కోసం కలవడం జరుగుతోంది. వీరి మనసులో వచ్చే తర్కాని కోసం చుట్టూ కష్టనష్టాలను చూడకుండా అధికారం కోసం చేస్తుంటే దేశ భవిష్యత్తు ఎలా ఉంటుంది? అందుకని మనం ఆలోచించవలసిన విషయం ఏమంటే చట్టం ఏర్పాటు చేసేవాళ్ళు పంచాయితీ, స్టేట్, సెంట్రల్ ఏదైనా కానీ శాస్త్రానికి కూడా విలువ ఇవ్వాలి. శాస్త్రాన్ని పోషించటానికి Secularism అనే పేరుతో లేదా ఇంకో పేరుతోనైనా లోపం రాకుండా చూసుకోవాలి. భారతీయ వ్యక్తిత్వానికి సంబంధం లేకుండా భారతీయ వికాసం అనేది కుదరదు. సంస్కృత భాషని గౌరవించటం, గోసంరంక్షణ చేయించటం, గుడిగోపురాలను కాపాడటం, శాస్త్ర నమ్మకం, మర్యాదలకు లోపం రాకుండా చూడటం Identity పెరగటానికి దోహదపడతాయి. దీనితో పాటు Secularism అంటే ఏమిటంటే వేరే భాష, వేరేదో మత నమ్మకాలున్నవాళ్ళు సనాతన వైదిక హిందూ మతం నుండి దూరంగా వెళ్ళిపోయిన వాళ్ళే. వాళ్ళు కొత్త వాళ్ళు కాదు. వాళ్ళ పూర్వీకులు ఇక్కడి వాళ్ళే అయి ఉంటారు.

అందరికీ నీళ్ళు, మందు, చదువు, భద్రత అనే విషయంలో Secularism ఒకటైతే దానికోసం మనల్ని మనం పోగొట్టుకుని పనిచేయాలన్నది వేరొకటి. స్వార్థం లేకుండా పనిచేయాలన్నది వేరు, కానీ 'స్వ' అనే గుర్తింపే లేకుండా పనిచేయటం అనేది వేరు. స్వ అంటే ఏమిటంటే ఒక హిందువుగా మనం చెయ్యాల్సిన పని, మన నమ్మకాలను గౌరవిస్తూ, విద్యాలయ వ్యవస్థ ఇంకా మిగతా వ్యవస్థలను మనం జాగ్రత్తగా చూడాలి. దాని కొరకు గంగా కావేరి ఒకటి చెయ్యటం, అంటే భావనాత్మకంగా ఉత్తరం దక్షిణాదులను Culture ద్వారా దగ్గరకు తీసుకురావటం. కాబట్టి శాస్త్రాన్ని చూసుకుని చట్టాలు తయారుచేయాలి. ఏ మార్పు వచ్చినా 'ఇక్కడేమి అవుతుందో అందుకని నువ్వే సర్దుకోవయ్యా హిందువా' అనకూడదు. ఒక ఇంటిలో పదిమంది ఉన్నారంటే అందరూ సర్దుకోవాలి. అలా కాక ఒక్కరినే సర్దుకోమంటే ఆ కోడలు బయటకు వెళ్ళిపోతుంది. అందుకని మనదేశం యొక్క Identityని వదిలేసి ఉండకూడదు. అంటే World Levelలో Indiaకి ఇచ్చినా, అనేక మంచి విషయాలు చేస్తున్నా కూడా World Countries దృష్టిలో గుర్తింపు లేదు. అయినా బయటవాళ్ళు మనల్ని పొగడాలి అనే భావం ముందుగా మనలో మారాలి. మనది మనం చూసుకోవాలి. పరిరక్షణ చేసుకోవాలనే ఆత్మీయత ముందుగా పెరగాలి. వాళ్ళు మనలని గుర్తించ లేదని, వాళ్ళు చూస్తేనే భగవంతుని చూపు అన్నట్లుగా మనం ఎదురుచూడటం వంటి విషయాలలో మార్పురావాలి. అందుకని మనకు దేశాభిమానం, దేశభక్తి పెరగాలి. దానికోసం తెలుగు, కన్నడ, తమిళం, గుజరాత్, మరాఠీ, పంజాబి, అన్ని ప్రాంతాల ప్రజలని కలుపుకుని భారతీయ విజ్ఞానం, భారతీయ దర్శనం యొక్క Basic Rules and Principles, మన కుటుంబ

సీటు ఉండాలి. India Levelలో శాస్త్రానికి సీటు ఉండాలి. వేదానికి, శాస్త్రానికి, ఉపనిషత్తుకి స్థానం లేకుండా ఈ భారతీయం అంటే దానికి అర్థమేలేదు. అందుకని భాషలు, సంగీతాలు, గుడిగోపురాలు, గోసంరక్షణ, వీటి అన్నిటికీ కూడా విలువ ఉండాలి. కుటుంబ వ్యవస్థ అంటే Parentsకి కూడ కొంత అధికారం ఉండాలి. Parentsకి పిల్లలను పెంచే కర్తవ్యం ఉంటుంది. దానితోపాటు Parents మాటకు విలువ ఇచ్చే విధంగా చట్టాలు రావాలి. చట్టము, శాస్త్రము, సంఘము మూడింటి మధ్యలో సరైన అవగాహన ఉండేటట్టుగా చూడాలి. శాస్త్రానికి అనుగుణంగా చట్టము, చట్టమునకు అనుగుణముగా సమాజము ఉండాలి. అలా మంచి పరిణామము రావాలి. శాస్త్రాన్ని మనం పరిరక్షణ చేసేటట్టుగా మన గుడులు గోపురాలు అన్నీ శాస్త్రబద్ధంగా నిర్వహణ చేయాలి. దక్షిణదేశంలో కాళ్ళు కడుక్కుని గుళ్ళోకి వెళ్ళాలి అనేది ఆచారం. అది కేవలం తిరుపతిగుడికి సంబంధించినది మాత్రమే కాదు. ఏ గుడికైనా కాళ్ళు కడుక్కునే లోపలికి వెళ్ళాలి. అలాంటి సౌకర్యం అన్ని గుళ్ళల్లో చెయ్యాలి. అబ్బే తిరుపతిగుడిలో అలా చేస్తే చాల్లేండి, మిగతా గుళ్ళల్లో అలా ఎలా చేస్తామండి అని అనకూడదు. మిగతా గుళ్ళల్లో కూడా మనం చెయ్యాల్సిన విషయాలన్ని మనం చెయ్యకుండా ఉంటే కేవలం ఆ గుడికే పరిమితం అనేది నిర్ధారణ అయిపోతుంది. అందరికీ సమానమైన, ముఖ్యమైన కొన్ని వ్యవహారాలు ఈ గుడివరకే ఈ ఊరివరకే అనేలాగా అయిపోతుంది. అందుకని ఇప్పుడు గుళ్ళని మనం ఇంకా విస్తృతంగా నిర్వహణ చేయాలి. పూర్ణంగా, సమగ్రంగా వికాసం చేస్తేనే ఒక్కగుడికే అనేది కాకుండా అది సహజంగా మనకు అవసరమైన ఆచరణ అనేది ప్రజలలో తెలుస్తుంది. అందుకని ధర్మ ప్రచారకులని, సంఘానికి ప్రచారకులని తయారు చేయాలి. నిరాడంబరముగా సమర్పణతో అందరినీ కలుపుకుని పోయే జీవితంతో కొత్త విషయాలని తెలుసుకుంటూ అప్పటికప్పుడు ప్రతిస్పందించే జాగృతి కలిగిన ధర్మప్రచారకులను మనం తయారుచేయాలి. దాని కోసం మఠమందిరాలు, గుళ్ళని కూడా ఆర్థికంగా, వాలంటీర్స్ పరంగా ధర్మవిజ్ఞానం తెలిసిన మంచి మేధస్సు, సాత్త్విక ప్రవృత్తి కలిగిన సందేహ నివారకులని మనం తయారు చేయాలి. శాస్త్ర సందేహాలు తీర్చేవారు, శాస్త్రాన్ని ఈ రోజుకి ఎంత మంచిమాటగా చెప్పాలో, ఎంత అందంగా చెప్పాలో, ఎప్పుడు దానిని ఒకే లాగా చెప్పాలో తెలిసినవాళ్ళె ఉండాలి. అన్నీ ఒకేసారి పెడితే జీర్ణశక్తి ఉండదు. ఇదిగో ఆకలి అన్నావుకదా పదిరోజులకు సరిపడా ఆహారం ఉంది. తీసుకో ఈరోజే మొత్తం తినేసేయ్ అంటే ఏమవుతుంది ?

దేశం అభివృద్ధికి రావాలంటే భద్రత అవసరం. అంటే Bordersలో దేశం బలంగా ఉండాలి. సేవలు మంచిగా దేశభక్తితో ఉండాలి. చుట్టూ Neighbouring Countries తో సత్సంబంధాలు ఉండాలి. ప్రపంచదేశాలతో మంచి సంబంధాలు, అవగాహన అవసరం. దేశంలోపల ఉన్న భారతీయుల మధ్యలో ధర్మాచరణ, ధర్మసందేశం, ధర్మజాగృతి ధర్మవిజ్ఞానం ఉండటానికి Religious Teachings, Religious Practices, Religious Understanding ఉండాలి. వీటి కోసం సమయం, సహాయం ఇవ్వటం, కార్యకర్తలను పరిపోషణ చెయ్యటం అవసరం. అలా చేస్తే వెయ్యి సంవత్సరాల నుండి కష్టనష్టాలకు గురైనా 70 సంవత్సరాల క్రితం వచ్చిన స్వతంత్రం అనేది ధార్మికంగా హిందువులు వాడుకునే దానికి ఉపయోగంగా ఉంటుంది. ఈ దక్షిణదేశమనేది కూడా ఇంకా మంచి పనులు చెయ్యటానికి అవకాశం ఉంటుంది. దక్షిణదేశం అనేది Generator. పూర్వం ఉత్తరంలో శక్తి తగ్గినప్పుడు ఇక్కడ నుండి పరిపాలన చేశారు. చరిత్ర తెలిసినవాళ్ళను అడిగితే వారు చెబుతారు. దక్షిణదేశం వాళ్ళు శంకరాచార్యులు, రామానుజాచార్యులు, అప్పయ్యదీక్షితులు, ఇంకా పెద్ద పండితులు ఎన్ని మంచి పనులు చేసినారు అనేది మనకు తెలుస్తుంది. భారతీయ శాస్త్రాన్ని కొంతవరకైనా మనం కాపాడగలిగే, ప్రచారం చేసే పద్ధతులని పోషణ చేశారు. ఇక్కడుండే రాజులు కూడా దానికి ఆదరణ చేశారు. ఇక్కడ ఉండే గ్రామ వ్యవస్థ కూడా సత్రాలు, అన్నదానాలు, జాతరలు, ఇలా ఎన్నెన్నో మంచి పనులు జరిపించారు. ఒక్కొక్క సమాజం తరఫున జరుగుతున్న మంచిపనులు, వ్యక్తిగతంగా చేసే ధర్మకార్యాలు, రెండూ సమాజ ఉద్ధరణకి ఉపయోగపడ్డాయి. చోళులు, పల్లవులు, శ్రీకృష్ణదేవరాయలు, మొదలగు హిందూమతం మీద నమ్మకమున్న పరిపాలకులు, జమీందార్లు, అన్నసత్రం నడపటం, గోశాల నడపటం, పాదయాత్ర చెయ్యటం, సంగీత పాఠశాల, వేదపాఠశాల నడపటం, మొత్తానికి వారి శక్తి, సౌకర్యం ప్రకారం, అధికారం ప్రకారం ధర్మకార్యక్రమాలు చేస్తూ వచ్చారు. ఉత్తర భారతదేశంలోని ప్రజలు చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నారు. అక్కడ బొట్టుపెట్టుకోవటం, బయట తిరగటమే కష్టమైనది. అలా వాళ్ళు ఎన్నో శ్రమలకు లోనైనారు. అంతటి కష్టాల్లో కూడా వాళ్ళు చాలా ధైర్యంగా ఉన్నారు. అన్య నమ్మకాల వాళ్ళతో, అన్య దేశాలవాళ్ళతో మన ఉత్తర భారతీయులు సంఘర్షణకు లోనైనా కూడా ధైర్యం వీడలేదు. వాళ్ళు 'గర్వ్‌సే కహెంగే హమ్ హిందూహై' అంటారు. ఇక్కడ దక్షిణాన 'గౌరవ్‌సే కహెంగే హమ్ హిందూహై' అంటారు. ఇక్కడ గౌరవం. అక్కడ ధైర్యం. రెండూ కలపాలి. దక్షిణబుద్ధి, ఉత్తరశక్తి రెండూ కలపాలి.

యోగశాస్త్రము ప్రచారం మంచిగా జరుగుతోంది. జ్యోతిషం, పురాణం, అర్థశాస్త్రం, ప్రచారాన్ని కూడా ప్రజలకి తెలిసేటట్టుగా చెయ్యాలి. ప్రజలు కూడా దీనియొక్క ప్రాముఖ్యాన్ని, ప్రాశస్త్యాన్ని, ప్రాచుర్యాన్ని తెలుసుకునేట్టుగా చెయ్యాలి. తెలియచెప్పే Method, Methodology, Presentation కూడా ముఖ్యం. హిందూమతంలో Subject ఉంది. Presentation మరియు Distribution అవసరం. PDS అంటారు కదా! (Public Distribution System) బియ్యం, పప్పు, నెయ్యి, ఉప్పు, ఇస్తామన్నట్లుగా ధర్మాన్ని మనం ప్రజలకు చేరవేసేలా ఉండాలి. దీనికి Resources, Sources ఏమి ఉన్నాయి అనే దానికి జవాబుగా మంచి పండితులు, దాతలు, కార్యకర్తలుగా తయారు కావాలి. ఒకటి నైపుణ్యం, రెండు పుణ్యం. అంటే విద్వాంసులు, దాతలు. నైపుణ్యం, పుణ్యం కలసి ప్రజలకు ఎలా చేరుకోవాలి అంటే ప్రతి స్కూల్‌లో కూడా ఉండే infrastructure ని maximum utilize చెయ్యాలి. స్కూల్‌లో ఉన్న infrastructureని శని, ఆదివారాలలో వాడుకోవచ్చు. ప్రభుత్వ స్కూల్స్‌లో ఉన్నవాళ్ళకి రాముడు, కృష్ణుడు గూర్చి చెప్పటం ఎక్కడ అరుదుగా ఉన్నదో చూసుకోవాలి. సంఘం వాళ్ళు ఒక లక్షమందికి భగవద్గీత నేర్పించారనుకోండి, ఇంకా 50 లక్షలమంది విద్యార్థులు నేర్చుకోవాల్సిన వాళ్ళు ఉన్నారు. స్కూళ్ళల్లో సైకిల్ ఇస్తారు, భోజనం పెడతారు. కానీ వీటిని పెద్దగా చెప్పరు. గ్రామస్థులకి మన రామాయణం, భారతం, భాగవతం, భగవద్గీత గురించి తెలుసుకునే అవకాశం లేని వాళ్ళకి ప్రభుత్వ స్కూల్స్‌కి పిలిపించి శని, ఆదివారాల్లో వాటిని నేర్పాలి. సాహిత్యం, సంగీతం, చరిత్ర, పురాణం, గోపురం, మంటపాలు, తెప్పోత్సవం, బ్రహ్మోత్సవం అంటే ఏమిటి, కృష్ణదేవరాయలు ఎవరు, లాంటివన్నీ మనం చెప్పాలి. వాళ్ళకి భారతీయ మార్గం, భారతీయ ఉత్సవాల గురించి చెప్పాలి. దానికోసం Cultural Schools కావాలి. సంస్కృతి పాఠశాలలు అక్కడక్కడ ఏర్పరచవచ్చు. ఏకల్ విద్యాలయ లాగా చెయ్యవచ్చు. సెక్యులర్ గా ఉండే పనులన్నీ ఏకల్ విద్యాలయాలలో గవర్నమెంటువారు కూడా చెయ్యొచ్చు. ఇంకా దాంట్లో ఒత్తిడి పెట్టాలి. వారితో చేయించాలి. ధర్మానికి సంబంధించినవి కూడా వారు చేస్తే సంతోషమే కానీ ఎంతవరకు చేస్తారో ఎలా చేస్తారో చూడాలి. Private Participa-



tion దీంట్లో ముఖ్యంగా ఉండాలి. వైద్యసేవ, రోడ్ల నిర్మాణానికి గవర్నమెంటు ఎక్కువ చేయడానికి అవకాశం ఉంది. సెంట్రల్‌తో స్టేట్ request చేసి relation పెట్టుకుని మంచిగా చేయించాలి. World Bank వాళ్ళు వీళ్ళకి సహకరిస్తారు. అధికారం ఉన్నప్పుడు వాళ్ళు ఇంకా సేవ చేయవచ్చు. గ్రామీణ అభివృద్ధి చేస్తున్నారు. ఇంకా ఘనంగా చేయవచ్చు. గుడిగోపురాలు, ధర్మప్రచారం విషయంలో వాళ్ళు చేసేది వాళ్ళు చేస్తారు. ఇంకా చేస్తే బాగుంటుంది. ప్రజాసంఘాలు ఏవైతే ఉన్నాయో వాటిని కలుపుకుని వ్యక్తిగతంగా, సమాజపరంగా అందరూ కలుసుకుని ఈ Religious Education కి Importance ఇస్తే మంచిది. అంటే గొప్పవిషయం మన చేతిలో పెట్టుకుని, మా మనవడు జర్మనీ దేశంలో సంస్కృతం డిపార్టుమెంటు ఉందండి, అక్కడ చదువుతున్నాడు. అమెరికాలో సైకాలజీ డిపార్టుమెంటు ఉందండి, మా మనవరాలు అక్కడ చదువుతోంది అని చెప్పుకుంటున్నాం. మనవాళ్ళు ఇక్కడ ఏమి నేర్చుకుంటున్నారో దానికి కావలసిన ఏర్పాట్లు చేసుకోవాలి. విదేశం వాళ్ళు మనల్ని పొగుడుతున్నారనేది వేరు. మనదేశంలో మనకి చోటు ఉండేటట్టుగా, శాస్త్రాలు అభివృద్ధి అయ్యేటట్లుగా ప్రయత్నం చేసుకోవాలి.

సంఘము అనేక పనులు విస్తారంగా, శాఖోపశాఖలుగా చేస్తున్నారు. శాఖకు ఉపశాఖలు – అంటే ఒక్కొక్క Subjectకు కొత్త విషయాలను చేరుస్తున్నారు. దీని యొక్క అవసరం ఉన్నది. ఇది Administration లో ఒక ఏర్పాటు కోసమే పనిచేస్తుంది. దానితోపాటు ఇంకా ప్రజల్ని మన ధర్మము, దేశము, సమాజంవైపు శ్రద్ధా, విశ్వాసం, ఉత్సాహం తెచ్చుకోవటానికి ప్రోత్సహించాలి. అనేక సామాజిక కార్యక్రమాలు నెల్లూరులో జరుగుతున్నాయి. స్కూల్స్, హాస్పటల్స్ మంచిపనులు చేస్తున్నారు. శ్రద్ధగా ఇలాంటి దేశభక్తి, దైవభక్తి కార్యక్రమాలు చేస్తూ ఉండాలి. మనం ఇన్ని పనులు చేయగలుగుతామా, అంత శక్తి ఉందా ? మనకి వచ్చిన అవకాశాన్ని మనం పూర్తిగా ఉపయోగించుకుంటున్నామా అని మనం అభిప్రాయాలని Share చేసుకుంటాం. అలా Serviceని కూడా Share చేసుకుని ముందుకు సాగాలి. హిందువుగా పుట్టటం, భారతీయ ప్రజగా పుట్టటం, సనాతనధర్మంలో నమ్మకంతో పాటు మన జీవితాన్ని ధన్యం చేసుకోవటం, చరితార్థం చేసుకోవటం కృతకృత్యులవ్వటం కృతజ్ఞతా పూర్వకంగా ఉండటం, అందరికీ వచ్చిన అవకాశం. ('ధన్యధన్యహో ప్రదక్షిణా' అలా కృతకృత్యులు అవ్వటం) ఈ రోజు Technology,. Transport ఉంది. Roads ఏమీ లేనప్పుడు, కార్లు, కరెంటు లేనప్పుడు కూడా మీ తాతలు, ముత్తాతలు ధర్మాన్ని నమ్ముకుని వాళ్ళకి ఉన్న సౌకర్యాన్ని బట్టి కాపాడుతూ వచ్చారు. 'ఏవం ప్రవర్తితం చక్రం' అని చెప్పినట్లు, ఆ చక్రాన్ని ఇప్పటి తరంలో కూడా మనం ప్రవర్తింపచేయాలి. ఆ ధర్మచక్రం అనేది చుట్టాలి. దానికే Cycle Peddle అని కంచిమహాస్వామివారు ఒక Article రాశారు. ఈ Cycleని Peddle చేస్తే కొంత దూరం అది తొక్కకుండా వెళ్ళిపోతుంది. మళ్ళీ ఇంకా కొంత దూరం వెళ్ళాలంటే మళ్ళీ Peddle చెయ్యాలి. 'దేశాటన ఒక మధూకరం' అని ఇంకో Article రాశారు. మనం తీర్థయాత్ర, పుణ్యక్షేత్రాలు దర్శిస్తే అక్కడక్కడ ఉండే మంచి విషయాలు మనం తెలుసుకోవచ్చు. తమిళనాడులో కొన్ని ఆంధ్రదేశంలో కొన్ని కర్ణాటకలో కొన్ని మంచి విషయాలు ఉంటాయి. పూలలో ఉండే మకరందాన్ని, సారాన్ని కలిపి సుగంధాన్ని ఎలా తయారు చేస్తామో అలా మన జీవితంలో కూడా అక్కడక్కడ తెలుసుకున్న మంచి విషయాలని గ్రహించి ఒక పూర్ణ పురుషుడుగా తయారవచ్చు. భారతం అనేది 'వ్యాస భారతం' కావాలి. Digital India అంటూ ఉంటారు. అది మనకి భౌతికంగా ఉపయోగ పడుతుంది. సనాతనధర్మానికి సంబంధించిన విషయం బయటకు తీసుకురావటానికి అన్ని తరాలవారు కూడా ఈ ధర్మం, సంస్కృతి, సమాజం అనే దాంట్లో పట్టు రావటానికి ప్రయత్నించాలి. వ్యాస భారతంలో 'పరోపకారః పుణ్యాయ పాపాయ పరపీడనం' అని చెప్పారు. అందరికీ సహాయం చేయండి, పుణ్యం సంపాదించండి. డబ్బును, డాలర్లను సంపాదిస్తాము. కాని దానితోపాటు పుణ్యం సంపాదించాలి. ఆ పుణ్యం సంపాదించాలంటే నైపుణ్యం, పుణ్యం రెండు దారులలోనూ దేశం పనిచేయాలి. మనవాళ్ళు పెద్ద సైంటిస్టులు అవ్వాలి. సైన్స్‌లో నిరంతరం కృషి చేస్తూ, మనవాళ్ళు ఎన్నో సాధించారు. పక్క దేశము వాళ్ళు సహాయం చేయకపోయినా ఎన్నో విషయాలు సృష్టించినారు. అంటే భారతీయ విజ్ఞానం అంత గొప్పగా ఉంది. దాంట్లో జ్ఞానం, విజ్ఞానం రెండూ కలిసి భారతీయ సమాజం యొక్క ఉన్నతికి కారణములు అవుతున్నాయి. సంఘం తరఫున ప్రజల తరఫున ప్రయత్నం సఫలం అయ్యి వేదంలో చెప్పినట్టుగా 'శాంతి సమృద్ధమమృతం' అనే విధంగా శాంతి, సమృద్ధి, అమృతం ఈ మూడు మనదేశంలో కలగాలి. దానికి మనం వైద్యపరంగా, విద్యాపరంగా వేదపరంగా మన ఆలోచనా విధానాన్ని పెట్టుకొని ముందుకు వెళ్ళడానికి అందరూ ప్రార్థనా, ప్రయత్నం చేయాలి.

**జయజయ శంకర హరహర శంకర**

# శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్రసరస్వతీ స్వామివారి తూర్పుగోదావరి పర్యటనం సనాతన ధర్మానికి, వైదిక - సాంస్కృతిక చైతన్య స్ఫూర్తికి పునరుద్దీపనం !

## ద్రాక్షారామంలో క్యాంప్ (శిబిరం) 10/11/2022 నుండి 17/11/2022 వరకు



ఆంధ్ర ప్రదేశ్ తూర్పు గోదావరి జిల్లాలోని ద్రాక్షారామం పంచారామ క్షేత్రాలలో ఒకటి. ఇక్కడ 13 అడుగుల శివలింగం శ్రీ భీమేశ్వర స్వామి అనే పేరుతో దేవేరి మాణిక్యాంబా సమేతంగా వెలసివున్నారు. వేల సంవత్సరాల నుండీ ఆరాధింప పడుతున్న ఈ దేవాలయం కేంద్రబిందువుగా ద్రాక్షారామం అనే పురాతన గ్రామం వృద్ధి చెందుతోంది. ప్రస్తుతం ఈ దేవాలయం పురావస్తుశాఖ వారి సంరక్షణలో వుంది.

స్వామివారు శివ నక్షత్ర మాలా స్తోత్రం పాడుతూ అర్చన చేస్తున్న వీడియో లింక్ : https://youtu.be/vHn3J1x1aak

పూజ్య శ్రీ కంచి మహాస్వామి వారు 1937లో మళ్ళీ 1967/68 లో పూజ్య శ్రీ జయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామి వారితో ఈ క్షేత్రాన్ని సందర్శించారు. యాత్రలో భాగంగా శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి వారు ఇక్కడికి నవంబరు 10న విచ్చేసి 17 వ రాత్రి ఇరగవరం చేరుకున్నారు. ఈ గ్రామంలో స్థానికులచే నడుపబడుతున్న వేద పాఠశాలలో బస చేశారు. మునుపు కూడా కంచి ఆచార్యులు ఇక్కడే ఆతిథ్యము, బస ఏర్పాట్లు జరిగాయి. ద్రాక్షారామంలో ఒక దివ్యమైన అనుభూతితో పండుగ లాగ ఒక వారం గడిచింది. వేలాది భక్తులు త్రికాల శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి వారి పూజను శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి వారిని దర్శించుకుని తరించారు. భక్తులందరికీ నిత్యమూ అన్నదానం జరిగింది.





శ్రీమఠంలోని పూజ అనంతరం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో కార్తీక సోమవార విశేష పూజలను మన స్వామివారు చేశారు. ప్రత్యేక విశిష్ట ద్రవ్యములతో అభిషేకం చేశారు. లోక కళ్యాణం కోసం త్ర్యంబక మంత్రోచ్చారణతో భస్మాభిషేకం నిర్వహించారు.



తదనంతరం మంగళవారం నాడు స్వామివారు వెదురుపాక గ్రామంలోని విజయదుర్గమ్మ గుడిని, రామచంద్రాపుర పట్టణం లోని శ్రీ అగస్తీశ్వర స్వామి వారి గుడిని, దర్శించారు. ఆ పట్టణంలోని శ్రీ జయేంద్రసరస్వతి స్వామివారి పేరుతో వున్న పాఠశాలను, నిర్మాణంలో వున్న శ్రీ త్యాగరాజ సభాప్రాంగణాన్ని దర్శించారు.

బుధవారం బుధాష్టమి కావడంతో, స్వామివారు మాణిక్యాంబ సన్నిధిలో త్రిశతి, లలితా సహస్రనామం, దేవి ఖడ్గమాల, లక్ష్మీ అష్టోత్తరం, లలితా అష్టోత్తర ప్రత్యేక పూజలతో పాటు భీమేశ్వర స్వామివారికి విశేష పుష్పాభిషేకం నిర్వహించారు. అనంతరం కాలభైరవ సన్నిదిలో మంగళహారతితో పూజ కార్యక్రమం ముగిసింది. ఆరోజు ఉదయం స్వామివారి సమక్షంలో వైదిక పురోహిత సభ, ప్రత్యేక సన్మాన కార్యక్రమం జరిగింది.

బయల్దేరే ముందురోజు త్రికాల పూజల పిదప స్వామివారు స్వయంగా భక్తులందరికీ రెండు గంటలపాటు తీర్థప్రసాదాలు ఇచ్చారు. స్వామివారికి భక్తులందరూ పుష్పాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. కొన్ని దర్శనీయ ప్రదేశాల తర్వాత, అక్కడి గ్రామ దేవతైన గోకులమ్మవారిని దర్శించి యాత్ర కొనసాగించారు. అక్కడి నుండి 50కి.మీ దూరంలో పశ్చిమ గోదావరిలోని ఇరగవరంకు ప్రయాణం.






రాత్రి 9.30 గంటలకు చేరిన స్వామివారికి పురవీధులలో అత్యంత వైభవంతో ఊరేగింపుగా శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి వేద పాఠశాలకు తీసుకెళ్లారు. అక్కడ స్వామివారికి ఘనంగా స్వాగత కార్యక్రమాన్ని జరిపారు.

వెదురుపాకగ్రామంలో స్వామివారిని వాడ్రేవు సుబ్రహ్మణ్యం గారు (గాడ్) దర్శించుకున్న సందర్భం




# బ్రహ్మసప్తాహం



దాదాపు 85 సం॥ క్రితం 1937వ సంవత్సరంలో శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్రసరస్వతీ మహాస్వామివారు వారి విజయయాత్రలో భాగంగా ముక్కామల చేరుకున్నప్పుడు మే నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఎంతో మహత్తరంగా బ్రహ్మసప్తాహం జరిపించారు.




అదే పరంపరని అనుసరిస్తూ శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్రసరస్వతీ స్వామివారు విజయయాత్రలో భాగంగా వారి దివ్య అనుగ్రహముతో, వారి సాన్నిధ్యములో ముక్కామల గ్రామంలో అక్టోబర్ 28వ తేదీ నుండి నవంబర్ 3 వరకు బ్రహ్మసప్తాహ కార్యక్రమాన్ని జరిపించారు.


Vizianagara Vijaya Yatra

of

HIS HOLINESS SRI SANKARACHARYA

OF KAMAKOTI PEETAM.



30.11.1936

(1885 & 1936.)

25.07.1937

BY

D. B. V. SUBRAHMANYA SASTRI.

బ్రహ్మసప్తాహంలో దక్షిణ భారతదేశంలోని గొప్ప విద్వాంసుల చేత వేద, వేదాంత, ఉపనిషత్ పారాయణములు, పురాణ ప్రవచనములు, శాస్త్ర విచారములు, ఉపన్యాసములు, సంగీత కచ్చేరీలు నిర్వహించారు. పుష్పగిరి పీఠాధిపతులు శ్రీ విద్యాశంకర భారతీస్వామివారు, విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామివార్ల దివ్య ప్రసంగములతో ఆధ్యాత్మిక ఉత్సవమైన బ్రహ్మసప్తాహం అత్యంతవైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పుష్పగిరి పీఠాధిపతులు శ్రీ విద్యాశంకర భారతి స్వామివారు ప్రసంగిస్తూ శ్రీ కంచి కామకోటి పీఠం మరియు పుష్పగిరి పీఠం మధ్య సంబంధం శతాబ్దాల నాటిదని గుర్తు చేసుకున్నారు. వేలాది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి దివ్యాశీస్సులతో పునీతులయ్యారు.

**1937**లో విజయనగరం కంచి మహాస్వామివారి విజయయాత్ర గురించి డి.బి.వి సుబ్రహ్మణ్య శాస్త్రిగారు వ్రాసిన పుస్తకంలో ఆనాడు ముక్కామలలో జరిగిన బ్రహ్మసప్తాహం గురించి పొందుపరిచారు.

After worshipping at the Shrines of Kotipalle and Mukteswaram, the party entered the fertile land of Konaseema in the lower delta of the Godavari. The eagerness with which the public received and offered their respects to His Holiness was remarkable. Almost every Agraharam in the delta of Saptagodavari invited His Holiness. Thousands of Bhaktas in every village had darshan of His Holines. His Holiness visited Antervedi and Bramha Samvedyam also. A grand Brahma-Saptaham was performed in connection with the Sri Sankara Jayanti of Iswara year at Mukkamala, on the banks of the Kowsika-Godavari in the heart of Sapta-Godavari delta between 14th and 20th May 1937. Recital of Vedas, Bhashya Parayanams, Sahasranamarchanas, discourses on religious questions, lectures etc. were performed with the assistance of able and learned scholars including Vizianagaram Pandit Brahmasri Vedantam Seshayya Sastrigaru.

# గ్రామీణ ప్రాంతాలను టీకా ప్రాజెక్ట్‌తో అనుసంధానం చేయాలి

**అంబాజీపేట, ప్రభ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాలను 'టీకా' (టూరింజం, ఇండస్ట్రీ, కల్చరల్, అగ్రికల్చర్) ప్రాజెక్టుతో అనుసంధానం చేసేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా గ్రామీణ ప్రాంత యువత వలస పోకుండా ప్రభుత్వాలు గ్రామీణ పట్టణ ప్రాంత సంబంధాలు బలపడేలా అనుసంధాన చర్యలు తీసుకో వాలని కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీశంకర విజయేంద్ర సరస్వతీ స్వామివారు సూచించారు. మండలలోని ముక్కామలలో దువ్వూరి లక్ష్మీనారాయణ సోమయాజులుగారి స్వగృహంలో నిర్వహిస్తున్న ద్వితీయ బ్రహ్మసత్రం గురువారం స్వామివారు నిర్వహించిన పూజలతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా స్వామివారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి ఎంతో ప్రతిభ కలిగిన వ్యక్తులు జాతీయ స్థాయికి ఎదిగారన్నారు. ఇందుకు మాజీ రాష్ట్రపతి అబుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవచ్చున్నారు. అట్టడుగు స్థాయి నుండి ఆయన దేశ రాష్ట్రపతి స్థాయికి ఎదిగి 'మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా పేరుగాంచా రన్నారు. దేశ సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేయాలన్నారు. కోనసీమలాంటి డెల్టా ప్రాంతం ఎంతో సారవంతమైందని, ఇక్కం పంటలు సమృద్ధిగా పండుతాయని, ప్రజలందరికీ ఆహారం అందించే అన్నదాతలుగా ఇక్కడి ప్రజలు ఉన్నారన్నారు. సరైన ఉపాధి అవకాశాలు లేకపోవడంతో యువత వలసపోతున్నారని వారి ప్రతిభా పాఠవాలు, సామర్థ్యం బయట దేశాలకు ఉపయోగపడుతొందని, మన దేశానికి, ప్రాంతానికి ఉపయోగపడేలా ఇంగ్లీష్ నుండి తెలుగుకు, తెలుగు నుంచి సంస్కృతానికి, పట్టణ ప్రాంతం నుండి గ్రామీణ ప్రాంతానికి అన్ని రకాల సౌకర్యాలతో పాటు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఇంటర్నెట్ సౌకర్యం పూర్తిస్థాయిలో చేరితే పట్టణ ప్రాంతాలకు దీటుగా గ్రామీణప్రాంతాలు సమగ్రాభివృద్ధి చెందుతాయన్నారు. ప్రభుత్వాలు పట్టణ ప్రాంతాల్లో ఉండే అన్ని సౌకర్యాలను గ్రామీణ ప్రాంతాల్లో (పురా) (ప్రావిజనల ఆఫ్ ఎమినిటీస్ ఇన్ రూరల్ ఏరియాస్) ఒక ఉద్యమంలా చేపట్టాలని సూచించారు.

## గ్రామీణ ప్రాంతాలను 'టికా' ప్రాజెక్ట్‌తో అనుసంధానం చేయాలి

**అంబాజీపేట, ప్రభ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాలను "టికా"(టూరిజం, ఇండస్ట్రీ, కల్చరల్, అగ్రికల్చర్) ప్రాజెక్ట్‌తో అనుసంధానం చేసేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా గ్రామీణ ప్రాంత యువత వలస పోకుండా ప్రభుత్వాలు గ్రామీణ పట్టణ ప్రాంత సంబంధాలు బలపడేలా అనుసంధాన చర్యలు తీసుకోవాలని కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ సూచించారు. మండలంలోని ముక్కామలలో దువ్వూరి లక్ష్మీనారాయణ సోమయాజులు స్వగృహంలో నిర్వహిస్తున్న ద్వితీయ బ్రహ్మసత్రం గురువారం స్వామీజీ నిర్వహించిన పూజలతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి ఎంతో ప్రతిభ కలిగిన వ్యక్తులు జాతీయ స్థాయికి ఎదిగారన్నారు. ఇందుకు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవచ్చన్నారు. అట్టడుగు స్థాయి నుండి ఆయన దేశ రాష్ట్రపతి స్థాయికి ఎదిగి మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పేరుగాంచారన్నారు. దేశ సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేయాలన్నారు. కోనసీమలాంటి డెల్టా ప్రాంతం ఎంతో సారవంతంమైందని ఇక్కడ పంటలు సమృద్ధిగా పండుతాయని ప్రజలందరికీ ఆహారం అందించే అన్నదాతలు గా ఇక్కడి ప్రజలు ఉన్నారన్నారు. సరైన ఉపాధి అవకాశాలు లేకపోవడతో యువత



వలసపోతున్నారని వారి ప్రతిభా పాఠవాలు, సామర్థ్యం బయట దేశాలకు ఉపయోగపడు తొందని, మన దేశానికి, ప్రాంతానికి ఉపయోగపడేలా ఇంగ్లీష్ నుండి తెలుగుకు, తెలుగు నుంచి-సంస్కృతానికి, పట్టణ ప్రాంతం నుండి గ్రామీణ ప్రాంతానికి అన్ని రకాల సౌకర్యాలతో పాటు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఇంటర్నెట్ సౌకర్యం పూర్తిస్థాయిలో చేరితే పట్టణ ప్రాంతాలకు దీటుగా గ్రామీణ ప్రాంతాలు సమగ్రాభివృద్ధి చెందుతున్నాయన్నారు. పట్టణ ప్రాంతాలకు ధీటుగా గ్రామ ప్రాంతాలు పూర్తి స్థాయిలో అన్ని రంగాల్లోను అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రభుత్వాలు పట్టణ ప్రాంతాల్లో ఉండే అన్ని రకాల సౌకర్యాలను గ్రామీణ ప్రాంతాల్లో (పురా) (ప్రావిజన్ ఆఫ్ అర్బన్ ఎమినిటీస్ ఇన్ రూరల్ ఏరియాస్) ఒక ఉద్యమంలా చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం సాఫ్ట్ వేర్ రంగంలో వర్క్‌ఫ్రమ్ హెూం నడుస్తోందని ఈ సౌకర్యాన్ని పట్టన ప్రాంతాల్లో ఉండే గ్రామీణ ప్రాంత వాసులు వారి వారి గ్రామాల్లోనే సేవలు అందించేలా తగిన చర్యలు చేపట్టాలని అప్పుడే గ్రామాలు అన్ని విధాల ప్రవర్థమానమవుతాయన్నారు. ఇందుకు ప్రకృతి పరిరక్షణ, సాంప్రదాయ పరిరక్షణ, వేద పరిరక్షణ ఎంతో ముఖ్యమన్నారు. సామాజిక కార్యక్రమాల్లో భాగంగా కంచి పీఠం ఆధ్వర్యంలో శంకర నేత్రాలయం, సిక్కం, గౌహతి, నేపాల్, కాశ్మీర్‌లో వేద పాఠశాలల నిర్వహణ చేస్తున్నామన్నారు. సంగీతాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పీఠం ఆధ్వర్యంలో మమ్మూర్తి సంగీత ట్రస్టు ఏర్పాటు చేసామన్నారు. ముత్తు స్వామి దీక్షితులు, శ్యామా శాస్త్రి, త్యాగరాజ స్వామి నిరుపమాన సేవలకుగాను ఈ సంగీత ట్రస్టను ఏర్పాటు చేసామని వివరించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మసత్ర నిర్వాహకులు లక్ష్మినారాయణ సోమయాజులు, సభ్యులు దువ్వూరి సురేష్, భమిడిపాటి శేఖర్, ఆకెళ్ల రాజబాబు, వక్కలంక దినేష్, ధీరజ్, సూరికుచ్చి బాబు, నముడూరి కిరణ్, బాచి, కొంపెల్ల రామేశ్వరరావు, దువ్వూరి చంటి, ముక్కామల ఆర్య వైశ్య సంఘం, శ్రీ సత్య సాయి సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొని కార్యక్రమాలు విజయవంతం అయ్యేందుకు దోహదపడుతున్నారు.

ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ రంగంలో వర్క్‌ఫ్రమ్ హోం నడుస్తోందని ఈ సౌకర్యాన్ని పట్టణ ప్రాంతాల్లో ఉండే గ్రామీణ ప్రాంత వాసులు వారి వారి గ్రామాల్లోనే సేవలు అందించేలా తగిన చర్యలు చేపట్టాలని, అప్పుడే గ్రామాలు అన్ని విధాల ప్రవర్ధమానమవుతాయన్నారు. ఇందుకు ప్రకృతి పరిరక్షణ, సాంప్రదాయ పరిరక్షణ, వేద పరిరక్షణ ఎంతో ముఖ్యమన్నారు. సామాజిక కార్యక్రమాల్లో భాగంగా కంచి పీఠం ఆధ్వర్యంలో శంకర నేత్రాలయం, సిక్కిం, గౌహతి, నేపాల్, కాశ్మీర్ లో వేద పాఠశాలలు నిర్వహణ చేస్తున్నామన్నారు. సంగీతాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పీఠం ఆధ్వర్యంలో ముమ్మూర్తి సంగీత పాఠశాల ట్రస్టు ఏర్పాటు చేసామన్నారు. ముత్తుస్వామి దీక్షితులు, శ్యామశాస్త్రి, త్యాగరాజస్వామి, నిరుపమాన సేవలకుగాను, ఈ సంగీత ట్రస్ట్‌ను ఏర్పాటు చేశామని వివరించారు. ఈ కార్యకమంలో బ్రహ్మసత్ర నిర్వాహకులు లక్ష్మీనారాయణ సోమయాజులుగారు, సభ్యులు దువ్వూరి సురేష్, భమిడిపాటి శేఖర్, ఆకెళ్ళ రాజబాబు, వక్కలంక దినేష్, ధీరజ్, సూరికుచ్చి బాబు, నముదూరి కిరణ్, బాచి, కొంపెల్ల రామేశ్వరరావు, దువ్వూరి చంటి, ముక్కామల ఆర్య వైశ్య సంఘం, శ్రీ సత్యసాయి సేవాసమితి, సభ్యులు తదితరులు పాల్గొని కార్యక్రమాలు విజయవంతం అయ్యేందుకు దోహదపడుతుంది. *

# దేశ సమగ్రత కోసం ప్రతీ ఒక్కరు అంకితభావంతో పనిచెయ్యాలి

## కంచికామకోటి పీఠాధిపతులు జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతీ స్వామివారు

**అంబాజీపేట నవంబర్ 3, ప్రభాతవార్త :** దేశ సమగ్రతకోసం ప్రతీ ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని, గ్రామీణ ప్రాంతాల నుండి ఎంతో ప్రతిభ కలిగిన వ్యక్తులు జాతీయస్థాయికి ఎదిగారని, దీనికి ప్రత్యక్ష ఉదాహరణ మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాంను తీసుకోవాలని, అట్టడుగు స్థాయినుండి దేశ రాష్ట్రపతి స్థాయికి ఎదిగి 'మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా' పేరుగాంచారన్నారు. కంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతీ స్వామివారు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం ముక్కామల గ్రామంలో దువ్వూరి లక్ష్మీనారాయణ సోమయాజులుగారి స్వగృహం వద్ద నిర్వహిస్తున్న ద్వితీయ బ్రహ్మసత్రం ఏడవరోజు కార్యక్రమం గురువారం ఉదయం ప్రత్యేకపూజలతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి అభిభాషణ చేస్తూ గ్రామీణ ప్రాంత యువత వలస పోకుండా ప్రభుత్వాలు గ్రామీణ – పట్టణప్రాంత సంబంధాలను అనుసంధానం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కోనసీమలాంటి డెల్టా ప్రాంతం ఎంతో సారవంతమైనదని, ఇక్కడ పంటలు బాగా పండించి ప్రజలందరికీ ఆహార ఉత్పత్తులు అందించే వ్యక్తులుగా ఉన్నారన్నారు. సరియైన ఉపాధి అవకాశాలు లేకపోవడంతో యువత వసల పోతోందన్నారు. వారి సావర్థ్యాన్ని బయటి దేశాలు ఉపయోగించుకుంటున్నాయని స్వామివారు అన్నారు. పట్టణప్రాంతంలో ఉండే అన్ని రకాల సౌకర్యాలను గ్రామీణ ప్రాంతాలలో పురా (ప్రొవిజన్ ఆఫ్ అర్బన్ ఎనిమిటీస్ ఇన్ రూరల్ ఏరియాస్)ను ఒక ఉద్యమంలా చేపట్టాలన్నారు. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ రంగంలో వర్క్‌ఫ్రమ్ హోం నడుస్తోందని, ఈ సౌకర్యాన్ని పట్టణప్రాంతంలో గ్రామీణప్రాంత వాసులు ఇక్కడ సేవలు అందించేలా చర్యలు తీసుకుంటే గ్రామాలు అన్ని విధాల ప్రవర్ధమాన మవుతాయన్నారు. ఇందుకు ప్రకృతి పరిరక్షణ, సంప్రదాయ పరిరక్షణ, వేద పరిరక్షణ ఎంతో ముఖ్యమన్నారు. ప్రధానంగా ప్రభుత్వం పర్యాటక, పారిశ్రామిక, సాంస్కృతిక వ్యవసాయ రంగాలను టీకా (టూరిజం, ఇండస్ట్రీ, కల్చర్, అగ్రికల్చర్) సమగ్ర అభివృద్ధి చేస్తే దేశం అన్ని రంగాల్లోను అభివృద్ధి సాధిస్తుందని విజయేంద్ర సరస్వతీ స్వావివారు ఆకాంక్షించారు. సామాజిక కార్యక్రమాల్లో భాగంగా కంచిపీఠం ఆధ్వర్యంలో శంకర నేత్రాలయం, సిక్కిం, గౌహతి, నేపాల్, కశ్మీర్ లలో వేదపాఠశాల నిర్వహణ చేస్తున్నామన్నారు. సంగీతాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కంచిపీఠం ఆధ్వర్యంలో ముమ్మూర్తి ట్రస్ట్‌ను ఏర్పాటు చేశామన్నారు. ముత్తుస్వామి దీక్షితులు, శ్యామశాస్త్రి, త్యాగరాజస్వామివార్ల నిరుపమాన సేవలకుగాను ఆ సంగీతం ట్రస్ట్‌ను ఏర్పాటు చేసామన్నారు. శ్రీ శంకర విజయేంద్రసరస్వతి స్వామివారితో పాటు విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు స్వరూపానందస్వామి, పుష్పగిరి పీఠాధిపతులు శ్రీవిద్యాశంకర భారతీస్వామి పాల్గొన్నారు. బ్రహ్మసత్ర నిర్వాహకులు దువ్వూరి లక్ష్మీనారాయణ సోమయాజులుగారు, కమిటీ సభ్యులు దువ్వూరి సురేష్, నముదూరి బాచి, భమిడిపాటి శేఖర్, ఆకెళ్ళ రాజబాబు, నముదూరి కిరణ్, సూరికుచ్చి బాబు, వక్కలంట దినేష్, కొంపెల్ల కామేశ్వరరావు, వక్కలంక ధీరజ్, దువ్వూరి చంటిలు కార్యక్రమాలను సమీక్షించారు. కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ప్రసాద వితరణలో అంబాజీపేట సత్యసాయి సేవాసమితి సభ్యులు సేవలందించారు. *

### దేశ సమగ్రత కోసం ప్రతీ ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలి

#### కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి

**అంబాజీపేట, నవంబరు 3, ప్రభాతవార్త:** దేశ సమగ్రత కోసం ప్రతీ ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని,గ్రామీణ ప్రాంతాలనుండి ఎంతో ప్రతిభ కల్గిన వ్యక్తులు జాతీయస్థాయికి ఎదిగారని,దీనికి ప్రత్యక్ష ఉదాహరణగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్‌కలాంను తీసుకోవాలని,అట్టడుగు స్థాయి నుండి దేశ రాష్ట్రపతి స్థాయికి ఎదిగి 'మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా పేరుగాంచారని కంచికామకోటి పీఠాధిపతులు జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం ముక్కామల గ్రామంలో దువ్వూరి లక్ష్మీనారాయణ సోమయాజులు స్వగృహం వద్ద నిర్వహిస్తున్న ద్వితీయ బ్రహ్మసత్రం ఏడవరోజు కార్యక్రమం గురువారం ఉదయం ప్రత్యేకపూజలతో ప్రారంభమయ్యింది.ఈ సందర్భంగా ఆయన భక్తులనుద్దేంసించి అభిభాషణ చేస్తూ గ్రామీణప్రాంత యువత వలస పోకుండా ప్రభుత్వాలు గ్రామీణ-పట్టణప్రాంత సంబంధాలను అనుసంధానం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కోనసీమలాంటి డెల్టా ప్రాంతం ఎంతో సారవంతమైనదని,ఇక్కడ పంటలు బాగా పండించి ప్రజలందరికీ ఆహార ఉత్పత్తులు అందించే వ్యక్తులుగా ఉన్నారన్నారు.సరియైన ఉపాధి అవకాశాలు లేకపోవడంతో యువత వలస పోతుందన్నారు. వారి సామర్థంను బయటి దేశాలు ఉపయోగించుకుంటున్నాయని స్వామి అన్నారు. పట్టణప్రాంతాలలో ఉండే అన్నిరకాల సౌకర్యాలను గ్రామీణప్రాంతాలలో పురా (ప్రావిజన్ ఆఫ్ అర్బన్ ఎనిమిటీస్ ఇన్ రూరల్ ఏరియాస్)ను ఒక ఉద్యమంలా చేపట్టాలన్నారు.ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ రంగంలో వర్క్ ఫ్రమ్ హోం నడుస్తోందని,ఈ సైకర్యాన్ని పట్టణప్రాంతాలలో ఉండే గ్రామీణప్రాంత వాసులకు ఇక్కడి సేవలందేలా చర్యలు తీసుకుంటే గ్రామాలు అన్ని విధాలా ప్రవర్థమానమవుతాయన్నారు.ఇందుకు ప్రకృతి పరిరక్షణ, సంప్రదాయ పరిరక్షణ, వేద పరిరక్షణ ఎంతో ముఖ్యమన్నారు.ప్రధానంగా ప్రభుత్వం పర్యాటక, పారిశ్రామిక, సాంస్కృతిక,వ్యవసాయ రంగాలను టికా (టూరిజం, ఇండస్ట్రీ, కల్చర్,అగ్రికల్చర్) సమగ్ర అభివృద్ధి చేస్తే దేశం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధిస్తుందని విజయేంద్ర సరస్వతి స్వామివారు ఆకాంక్షించారు. సామాజిక కార్యక్రమాల్లో భాగంగా కంచిపీఠం ఆధ్వర్యంలో శంకర నేత్రాలయం,



ముక్కామలలో జరుగుతున్న బ్రహ్మసత్రం కార్యక్రమంలో మాట్లాడుతున్న విజయేంద్ర సరస్వతి స్వామి

సిక్కిం, గౌహతి, నేపాల్, కశ్మీర్‌లలో వేద పాఠశాలల నిర్వహణ చేస్తున్నామన్నారు.సంగీతాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కంచి పీఠం ఆధ్వర్యంలో ముమూర్తి ట్రస్ట్‌ను ఏర్పాటుచేసామన్నారు.ముత్తుస్వామి దీక్షితులు, శ్యామాశాస్త్రి, త్యాగరాజస్వామివార్ల నిరుపమాన సేవలకుగాను ఆ సంగీతం ట్రస్ట్‌ను ఏర్పాటు చేసామన్నారు.విజయేంద్ర సరస్వతితో పాటు విశాఖ శ్రీశారదాపీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి,పుష్పగిరి పీఠాధిపతులు విద్యాశంకర భారతీస్వామిలు పాల్గొన్నారు. బ్రహ్మసత్ర నిర్వాహకులు దువ్వూరి లక్ష్మీనారాయణ సోమయాజులు,కమిటీ సభ్యులుదువ్వూరి సురేష్, నముదూరి బాచి, భమిడిపాటి శేఖర్, ఆకెళ్ళ రాజబాబు, నముదూరి కిరణ్, సూరికుచ్చి బాబు,వక్కలంక దినేష్, కొంపెల్ల కామేశ్వరరావు,వక్కలంక ధీరజ్,దువ్వూరి చంటి లు కార్యక్రమాలను సమీక్షించారు.కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ప్రసాద.ఫలమార వితరణలో అంబాజీపేట మండల సత్యసాయి సేవాసమితి సభ్యులు సేవలందించారు.

# వేదం ఎప్పుడూ యదార్థమే చెబుతుంది

## సమాజానికి మనవంతు సాయమందించాలి..
## కంచి కామకోటి పీఠాధిపతులు విజయేంద్రసరస్వతీ స్వామివారు..

**అంబాజీపేట నవంబర్ 2, ప్రభాతవార్త :** ఎంతో పరమ పవిత్రమైన గంగానది తీరంలోని ఉత్తర ప్రదేశంలో పుట్టాననీ, వృత్తి రీత్యా గోదవరినదీ తీరంలో జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నానని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. తన జిల్లా పరిధిలోని అంబాజీపేట మండలం ముక్కామల గ్రామంలో జరుగుతున్నా బ్రహ్మసత్రం కార్యక్రమంలో ఆయన బుధవారం రాత్రి పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తాను సాంప్రదాయ కుటుంబంలో పుట్టాననీ తమ తల్లిదండ్రులు ఇరువురు ధార్మిక కుటుంబానికి కుంటుంబానికి చెందినవారని, ఆధ్యాత్మిక జీవనమే వారి ధ్యేయమన్నారు. వారి పుణ్యఫలం, తన పూర్వజన్మ సుకృతం వల్లే ఎంతో పుణ్యభూమిగా పేరుగాంచిన కోనసీమ జిల్లాకు కలెక్టర్‌గా రాగలిగానన్నారు. 85 ఏళ్ళక్రితం జరిగిన ముక్కామల గ్రామంలో జరిగిన బ్రహ్మసత్రం మరలా ఇప్పుడు జరుగుతుండటం, తాను ప్రత్యక్షంగా పాల్గొనడం ఎంతో ఆనందదాయకమన్నారు. అనంతరం స్వామివారు ఆశీస్సులను కలెక్టర్ పొందారు. ఈ సందర్భంగా కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీ శంకర విజయేంద్రసరస్వతీ స్వామివారి సమక్షంలో జిల్లా కలెక్టర్‌ను సన్మానించారు.



వేదం ఎప్పుడూ యధార్థమే చెబుతుంది..
సమాజానికి మన వంతు సాయమందించాలి..
కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతిస్వామి..

**అంబాజీపేట, నవంబర్ 2, ప్రభాతవార్త :** ఈ సృష్టిలో ధర్మమీమాంసలకు వేదం మాత్రమే ప్రామాణికంగా ఉంటుందని, వేదం ఎప్పుడూ యదార్థమే చెబుతుందని, సమాజానికి మన వంతు సాయం అందించాలని కంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామివారు భక్తులకు ఉద్బోధించారు. ముక్కామలలో దువ్వూరి లక్ష్మీనారాయణ సోమయాజులుగారు స్వగృహంలో నిర్వహిస్తున్న ద్వితీయ బ్రహ్మసత్రం ఆరవరోజు బుధవారం కంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతీ స్వామివారు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం స్వామివారి సమక్షంలో పుష్పగిరి పీఠాధిపతులు విద్యాశంకర భారతిస్వామి భక్తులను ఉద్దేశించి అభిభాషణ చేశారు. ప్రస్తుత సమాజంలో వేదాలకు, వేదవిద్యకు ఆదరణతో పాటు వేద విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్నారు. ఆంగ్లవిద్య అభ్యసించడం వల్ల జీవన ఆద్యాయం లభిస్తుందని, వేదవిద్య వల్ల జీవితానికే సార్థకత లభిస్తుందని అన్నారు. హిందూ పురాణాలలో ఉన్న నిగూఢ అర్థాలు తెలియని పరమతస్తులు వాటికి వక్రభాష్యాలు చెబుతూ టీవీల రేటింగ్ పాయింట్ (టిఆర్పీ) పెంచుతాయేకాని ధర్మ రేటింగ్ పాయింట్ (డిఆర్పీ)లు పెంచవన్నారు. హైందవధర్మం పై జరుగుతున్న వ్యతిరేక ప్రచారాలను ఎదుర్కోవడానికి ప్రతీ హిందువూ ఒక బలమైన హిందూ పర్యావరణాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. పెద్దలను గౌరవించకపోతే ధర్మం గాడి తప్పుతుందన్నారు. వేద వాఙ్మయాన్ని పరిరక్షించుకోవడంలో భాగంగా బ్రహ్మసత్రం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ పండితులను సత్కరిస్తూ వారి ద్వారా వేద విజ్ఞానాన్ని సమాజానికి పంచాలని కోరారు. వేద వ్యాప్తికి ప్రచారం చేయాలని, ఇందుకు ప్రతి ఒక్కరూ గురు భోధనల ద్వారా మోక్షమార్గం పొందాలని అభిలషించారు. విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి శ్రీ సాత్మానందేంద్ర సరస్వతి స్వామి ముక్కామలలో జరిగే బ్రహ్మసత్రం కార్యక్రమంలో పాల్గొనేందుకు బుధవారం రాత్రి వచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. బ్రహ్మసత్ర నిర్వాహకులు దువ్వూరి లక్ష్మీనారాయణ సోమయాజులుగారు, దువ్వూరి సురేష్, నముదూరు బాచి, భమిడి పాటి శేఖర్, ఆకెళ్ళ రాజబాబు, నముదూరు కిరణ్, సూరికుచ్చి బాబు, నముదూరి బాబి తదితరులు కార్యక్రమాన్ని సమీక్షించారు. *


సాక్షి

## సహకార పథమే
# సనాతన ధర్మం

భీమేశ్వరస్వామికి లక్ష బిల్వార్చన చేస్తున్న శంకర విజయేంద్ర సరస్వతి

- భేదంలో అభేదం మన దేశ విశిష్టత
- కంచి కామకోటి పీఠాధిపతి అనుగ్రహ భాషణం
- ద్రాక్షారామ భీమేశ్వరుని దర్శించుకున్న శంకర విజయేంద్ర సరస్వతి
- స్వాగతం పలికిన మంత్రి వేణు

**రామచంద్రపురం రూరల్:** మనుషులలో రంగు, ఎత్తు, భాష, ఆర్థిక పరమైన భేదాలున్నప్పటికీ.. అవి ద్వేషానికి కారణం కారాదని, అందరూ భక్తులుగా కలసి సౌజన్యంతో ఉండాలని కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి అన్నారు. ఒకరి అవసరాలను ఒకరు గుర్తించి, పరస్పరం సహకారం అందించుకోవడమే భారతీయ సనాతన ధర్మమని చెప్పారు. త్రిలింగ క్షేత్రాలలో ఒకటిగా, పంచారామాల్లో ఒకటిగా, అష్టాదశ శక్తి పీఠాల్లో 12వదిగా విరాజిల్లుతున్న ద్రాక్షారామ క్షేత్రంలో మాణిక్యాంబా సమేత భీమేశ్వరస్వామి వారిని ఆయన శిష్యులతో కలసి గురువారం దర్శించుకున్నారు. స్వామీజీకి రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ సాదర స్వాగతం పలికారు. భీమేశ్వర స్వామిని దర్శించుకున్న శంకర విజయేంద్ర సరస్వతి లక్ష బిల్వార్చన చేశారు. భీమేశ్వరునికి హారతులిచ్చారు. మాణిక్యాంబ అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. అనంతరం బేడా మంటపంలో భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. భేదంలో అభేదం భారత దేశ విశిష్టత అని చెప్పారు. జీవితం క్షణికమని, బ్రహ్మ తత్వం శాశ్వతమని, దీనిని తెలుసుకొనే దిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని ఉద్బోధించారు. అహంకారం, అజ్ఞానం, అశ్రద్ధ, వ్యామోహం తగ్గించుకోవడానికి గుడులు, గోపురాలు దర్శించుకోవాలని సూచించారు. గురువారం రోహిణీ నక్షత్రం కావడంతో భక్తులకు ఆహార సమృద్ధి కలగాలని ఆశీర్వదించారు. 85 ఏళ్ల క్రితం కంచి స్వామి ద్రాక్షారామ మాణిక్యాంబ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారని చెప్పారు. స్వామీజీ రాకను పురస్కరించుకుని ఆలయంలో ఈఓ తారకేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కోలాట ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

భక్తులకు అనుగ్రహ భాషణం చేస్తున్న కంచి కామకోటి పీఠాధిపతి. చిత్రంలో మంత్రి వేణు

Date: 11/11/2022, Edition: East Godavari (East Godavari Main), Page: 10
Source : https://epaper.sakshi.com/

# సహకార పథమే సనాతన ధర్మం

- ❖ భేదంలో అభేదం మన దేశ విశిష్టత
- ❖ కంచి కామకోటి పీఠాధిపతుల అనుగ్రహ భాషణం
- ❖ ద్రాక్షారామ భీమేశ్వరుని దర్శించుకున్న శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామివారు
- ❖ స్వామివారికి స్వాగతం పలికిన మంత్రి వేణు

**రామచంద్రాపురం రూరల్ :** మనుషుల్లో రంగు, ఎత్తు, భాష, ఆర్థిక పరమైన భేదాలున్నప్పటికీ అవి ద్వేషానికి కారణం కారాదని అందరూ భక్తులుగా కలసి సౌజన్యంతో ఉండాలని కంచి కామకోటి పీఠాధిపతులు శంకర విజయేంద్రసరస్వతీ స్వామివారు అన్నారు. ఒకరి అవసరాలను ఒకరు గుర్తించి, పరస్పరం సహకారం అందించుకోవడమే భారతీయ సనాతన ధర్మమని చెప్పారు. త్రిలింగ క్షేత్రాలలో, పంచా- రామాల్లో ఒకటిగా, అష్టాదశ శక్తిపీఠాలలో 12వదిగా విరాజిల్లుతున్న ద్రాక్షారామ క్షేత్రంలో మాణిక్యాంబా సమేత భీమేశ్వరస్వామివారిని శ్రీవారు వారి శిష్యులతో కలసి గురువారం దర్శించుకున్నారు. స్వామివారికి రాష్ట్ర బిసి సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖలమంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణుగోపాలకృష్ణ సాదర స్వాగతం పలికారు. భీమేశ్వరస్వామిని దర్శించుకున్న శంకర విజయేంద్రసరస్వతీ స్వామివారు లక్షబిల్వార్చన చేశారు. భీమేశ్వరునికి హారతులిచ్చారు. మాణిక్యాంబ అమ్మవారికి కుంకుమపూజలు చేశారు. అనంతరం బేడా మంటపంలో భక్తులకు అనుగ్రహభాషణం చేశారు. భేదంలో అభేదం భారతదేశ విశిష్టత అని చెప్పారు. జీవితం క్షణికమని, బ్రహ్మతత్వం శాశ్వతమని, దీనిని తెలుసుకొనే దిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని ఉద్బోధించారు. అహంకారం, అజ్ఞానం, అశ్రద్ధ, వ్యామోహం తగ్గించుకోవడానికి గుడులు, గోపురాలు, దర్శించుకోవాలని సూచించారు. గురువారం రోహిణీ నక్షత్రం కావడంతో భక్తులకు ఆహార సమృద్ధి కలగాలని ఆశీర్వదించారు. 85 ఏళ్ళక్రితం కంచి మహాస్వామి వారు ద్రాక్షారామ మాణిక్యాంబ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారని చెప్పారు. స్వామివారి రాకను పురస్కరించుకుని ఆలయ ఈఓ తారకేశ్వరరావుగారి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కోలాట ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. *

# ఈ లోకంలో ఆత్మతత్వం బోధించే
# ఏకైక దేశం భారతదేశం

## ఈ లోకంలో ఆత్మతత్వం భోదించే
## ఏకైక దేశం భారతదేశం..

కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి..
ముక్కామలలలో ఒకే వేదికపై ఆశీనులైన ముగ్గురు పీఠాధిపతులు..
ఆనంద పరవశులైన భక్తులు..



అంబాజీపేట, నవంబర్ 03, ప్రభాతవార్త : ఈ లోకంలో అత్మతత్వం భోదించే ఏకైక దేశం భారతదేశమని, దేశాన్ని సక్రమైన మార్గంలో నడిపించిన మహర్షుల త్యాగ జీవితం, తపస్సుల జీవితాల ఫలితంగా భగవంతుడిని సాక్షాత్కారం చేసుకుని ఆత్మతత్వాని భోదించారని కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామి అన్నారు. అంబాజీపేట మండలం ముక్కామల గ్రామంలో దువ్వూరి లక్ష్మీనారాయణ సోమయాజులు స్వగృహం వద్ద నిర్వహిస్తున్న ద్వితీయ బ్రహ్మసత్రం ఏడవరోజు కార్యక్రమం గురువారం ఉదయం ప్రత్యేకపూజలతో ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా విజయేంద్ర సరస్వతి మాట్లాడుతూ 1937లో ప్రథమ బ్రహ్మసత్రం జరిగిన కోనసీమ ప్రదేశం దివ్యక్షేత్రమని, నడిచే దేవుడిగా ప్రసిద్ధిచెందిన శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామివారు తెలిపారన్నారు. ఆయన మార్గంలో పయనిస్తూ ద్వితీయ బ్రహ్మసత్రం నిర్వహించాలనుకున్నామని తెలిపారు. ద్వితీయ బ్రహ్మసత్రంను తొలుత కాకినాడ ప్రాంతంలో నిర్వహిద్దామనుకున్నామని, ముక్కామల గ్రామ వాసుల కోరికమేరకు ఇక్కడే నిర్వహిస్తున్నామన్నారు. పరమాత్మ స్వరూపంగా ఆది శంకరాచార్యులు ఈ భూమండలంపై అద్వైత మతాన్ని స్థాపించి సనాతన వేదాలను, సంప్రదాయాలను పెంపొందించడంలో ప్రముఖ పాత్ర పోషించారని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతిస్వామి అన్నారు. ప్రస్తుతం హిందూ సమాజంలో నేడు కూడా హైందవధర్మం, సనాతన ప్రదాయాలునేటికీ కొనసాగుతున్నాయంటే శంకరాచార్యులవారి అనుగ్రహమన్నారు. తనకు చిన్నతనం నుండి కంచికామకోటి పీఠం అంటే ఎనలేని మక్కువని, చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామివారు సాక్షాత్తూ ఆదిశంకరాచార్యులేనన్నారు. కంచికామకోటి పీఠాధిపతులు గతంలో రెండు పర్యాయాలు విశాఖ శ్రీ శారదా పీఠమునకు వేంచేసారన్నారు కోనసీమ అందాలు, వైదిక తత్వం, గోదావరి నదిలా ప్రవహించే కోనసీమ కంఠస్వరం దేశంలో ఎక్కడా చూడలేమన్నారు. పుస్తకాపేక్ష,గ్రంథాపేక్ష లేకుండా వేదాల వల్ల వేసే సీమ కోనసీమన్నారు. ఇటువంటి దివ్య క్షేత్రం కోనసీమలో ద్వితీయ బ్రహ్మ సత్రం జరగటం ఈ ప్రాంత వాసుల అదృష్టమన్నారు. సంస్కృత భాషకు చిరునామాగా ముక్కామల గ్రామం వెలుగొందుతుందని ఈ గ్రామంలో కంచి పీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేద పాఠశాల అభివృద్ధిలోకి వస్తుందన్నారు.

**విశాఖలో ఆదిశంకరాచార్యుల భారీ విగ్రహం ఏర్పాటుకు సన్నహాలు..**

విశాఖ నగరంలో ఆదిశంకరాచార్యుల భారీ విగ్రహా%శీ%ను త్వరలో ఏర్పాటు చేస్తామని, యావత్తు ప్రపంచాన్ని ఆకర్షించేలా ప్రతిమ ఉంటుందన్నారు.వేద, వేదాంతపరమైన ధర్మసందేహాల నివృత్తి కొరకు ప్రత్యేక కోర్సు పెట్టి ఆలోచన ఉందన్నారు దీనిపై కంచి కామకోటి పీఠాధిపతులు విజయేంద్ర సరస్వతి ఆమోదం తెలిపారు. అనంతరం విజయేంద్ర సరస్వతిని స్వరూపానందేంద్ర సరస్వతి పుష్పగిరి పీఠాధిపతులు విద్యాసంకర భారతి స్వాములు ఘనంగా సత్కరించారు. బ్రహ్మ సత్రం నిర్వాహకులు దువ్వూరి లక్ష్మీనారాయణ సోమయాజులు, వారి కుటుంబ సభ్యులు, భక్తులు విజయేంద్ర సరస్వతి స్వామి వారికి పుష్పాభిషేకం చేశారు. అంతకుముందు బ్రహ్మ సత్రం కార్యక్రమంలో పాల్గొన్న మహా, మహోపాధ్యాయ శాస్త్ర పండితులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఒకే వేదికపై ముగ్గురు పీఠాధిపతులను దర్శించుకున్న భక్తులు ఆనంద పరవశులయ్యారు. పీఠాధిపతులను అమలాపురం పార్లమెంటు సభ్యురాలు చింతా అనురాధ, పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబులు దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. బ్రహ్మ సత్ర నిర్వాహకులు దువ్వూరి లక్ష్మీనారాయణ సోమయాజులు, కమిటీ సభ్యులు దువ్వూరి సురేష్, సముదూరు బాబి, భమిడిపాటి శేఖర్, ఆకెళ్ళ రాజబాబు సముదూరు కిరణ్ ,నారికుచ్చి బాబు, పక్కలంక దినేష్ కొంపెల్ల కామేశ్వరరావు, పక్కలంక ధీరజ్, దువ్వూరి చంటిలు కార్యక్రమాలను సమీక్షించారు. కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ప్రసాద,ఫలహార వితరణలో అంబాజీపేట మండల సత్యసాయి సేవా సమితి సభ్యులు, స్థానికులు సేవలందించారు.

**కంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శ్రీ శంకర విజయేంద్రసరస్వతీ స్వామివారు ముక్కామలలో ఒకే వేదికపై ఆశీనులైన ముగ్గురు పీఠాధిపతులు.. ఆనందపరవశులైన భక్తులు**

**అంబాజీపేట, నవంబర్ 03, ప్రభాతవార్త :** ఈలోకంలో ఆత్మతత్వం బోధించే ఏకైక దేశం భారతదేశమని, దేశాన్ని సక్రమమైన మార్గంలో మార్గంలో నడిపించిన మహర్షుల త్యాగ జీవితం, తపస్సుల జీవితాల ఫలితంగా భగవండిని సాక్షాత్కారం చేసుకుని ఆత్మతత్వాన్ని బోధించారని కంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి వారు అన్నారు. అంబాజీపేట మండల, ముక్కామల గ్రామంలో దువ్వూరి లక్ష్మీనారాయణ సోమయాజులు గారి స్వగృహం వద్ద నిర్వహిస్తున్న ద్వితీయ బ్రహ్మసత్రం ఏడవరోజు కార్యక్రమం గురువారం ఉదయం ప్రత్యేకపూజలతో

ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా స్వామివారు అనుగ్రహభాషణం చేస్తూ 1937లో ప్రథమ బ్రహ్మసత్రం జరిగిన కోనసీమ ప్రదేశం దివ్యక్షేత్రమని, నడిచేదేవుడిగా ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామివారు తెలిపారన్నారు. ఆయన మార్గంలో పయనిస్తూ ద్వితీయ బ్రహ్మసత్రం నిర్వహించాలనుకున్నామని తెలిపారు. ద్వితీయ బ్రహ్మసత్రంను తొలుత కాకినాడ ప్రాంతంలో నిర్వహిద్దామనుకున్నామని, ముక్కామల గ్రామ వాసుల కోరిక మేరకు ఇక్కడ నిర్వహిస్తున్నామన్నారు. పరమాత్మ స్వరూపంగా ఆది శంకరాచార్యులు ఈ భూమండలంపై అద్వయిత మతాన్ని స్థాపించి సనాతన వేదాలను, సంప్రదాయాలను పెంపొందించడంలో ప్రముఖ పాత్ర పోషించారని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీస్వరూపానందస్వామి అన్నారు. ప్రస్తుతం హిందూ సమాజంలో నేడు కూడా హైందవధర్మం సనాతన సంప్రదాయాలు నేటికి కొనసాగుతున్నాయంటే శంకరాచార్యులవారి అనుగ్రహమన్నారు. తనకు చిన్నతనం నుండి కంచి కామకోటి పీఠం అంటే ఎనలేని మక్కువని, చంద్రశేఖరేంద్ర సరస్వతీస్వామివారు సాక్షాత్తూ ఆదిశంకరాచార్యులేనన్నారు. కంచి కామకోటి పీఠాధిపతులు గతంలో రెండు పర్యాయాలు విశాఖ శ్రీ శారదా పీఠమునకు వేంచేశారన్నారు. కోనసీమ అందాలు, వైదికతత్వం, గోదావరినదిలా ప్రవహించే కోనసీమ కంఠస్వరం దేశంలో ఎక్కడా చూడలేమన్నారు. పుస్తకాపేక్ష, గ్రంథాపేక్ష లేకుండా వేదాలు వల్లెవేసే సీమ కోనసీమ అన్నారు. ఇటువంటి దివ్య క్షేత్రం కోనసీమలో ద్వితీయ బ్రహ్మసత్రం జరగటం ఈ ప్రాంత వాసుల అదృష్టమన్నారు. సంస్కృతభాషకు చిరునామాగా ముక్కామల గ్రామం వెలుగొందుతుందని, ఈ గ్రామంలో కంచిపీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేద పాఠశాల అభివృద్ధిలోకి వస్తుందన్నారు.

**విశాఖలో ఆదిశంకరాచార్యుల భారి విగ్రహం ఏర్పాటుకు సన్నాహాలు ...**

విశాఖ నగరంలో ఆదిశంకరాచార్యుల భారీ విగ్రహాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామని, యావత్తు ప్రపంచాన్ని ఆకర్షించేలా ప్రతిమ ఉంటుందన్నారు. వేద వేదాంతపరమైన ధర్మసందేహాల నివృత్తి కొరకు ప్రత్యేక కోర్సు పెట్టే ఆలోచన ఉందన్నారు. దీనిపై కంచి కామకోటి పీఠాధిపతులు విజయేంద్ర సరస్వతీస్వామివారు ఆమోదం తెలిపారు. అనంతరం జగద్గురువులు విజయేంద్రసరస్వతీ స్వామివారిని స్వరూపానందేంద్ర సరస్వతిస్వామి, పుష్పగిరి పీఠాధిపతులు విద్యాశంకర భారతిస్వామి ఘనంగా సత్కరించారు. బ్రహ్మసత్రం నిర్వాహకులు దువ్వూరు లక్ష్మీనారాయణ సోమయాజులుగారు, వాటి కుటుంబసభ్యులు, భక్తులు స్వామివారికి పుష్పాభిషేకం చేశారు. అంతకుముందు బ్రహ్మసత్రం కార్యక్రమంలో పాల్గొన్న మహా మహోపాధ్యాయ శాస్త్ర పండితులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఒకే వేదికపై ముగ్గురు పీఠాధిపతులను దర్శించుకున్న భక్తులు ఆనంద పరవశులయ్యారు. పీఠాధిపతులను అమలాపురం పార్లమెంటు సభ్యురాలు చింతా అనూరాధ, గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబులు దర్శించుకుని ఆశీర్వాదం పొందారు. బ్రహ్మసత్రం నిర్వాహకులు దువ్వూరి లక్ష్మీనారాయణ సోమయాజులుగారు, కమిటీ సభ్యులు దువ్వూరి సురేష్, నముదూరు బాచి, భమిడిపాటి శేఖర్, ఆకెళ్ళ రాజబాబు, నముదూరు కిరణ్, నూరికుచ్చి బాబు, వక్కలంక దినేష్, కొంపెల్ల కామేశ్వరరావు, వక్కలంక ధీరజ్, దువ్వూరి చంటిలు కార్యక్రమాలను సమీక్షించారు. కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ప్రసాద, ఫలహార వితరణలో అంబాజీపేట మండల సత్యసాయి సేవసమితి సభ్యులు, స్థానికులు సేవలందించారు.

# ఆదిశంకరాచార్య భారీ విగ్రహం ఏర్పాటు

## శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి

అంబాజీపేట, ప్రభ న్యూస్ : యావత్ ప్రపంచాన్నే ఆకర్షించేలా శ్రీ ఆది శంకరాచార్యులవారి భారీ విగ్రహాన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి వెల్లడించారు. మండలం లోని ముక్కామలలో దువ్వూరి లక్ష్మీనారాయణ సోమయాజులుగారి స్వగృహంలో జరుగుతున్న ద్వితీయ బ్రహ్మసత్రం ఏడవరోజున స్వరూపానందేంద్ర సరస్వతి పాల్గొని కంచి స్వామివారు జగద్గురు శంకరవిజయేంద్ర సరస్వతి స్వామివారు, పుష్పగిరి పీఠాధిపతి శ్రీశంకర విద్యానంద భారతీస్వామి, శారదా పీఠ ఉత్తరాధికారి సాత్మానందేంద్ర సరస్వతి స్వామీజీలతో వైదిక చర్చలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వరూపానందేంద్రస్వామి మాట్లాడుతూ సాక్షాత్తూ పరమశివుని ప్రతి రూపంగా ఆది శంకరాచార్యులు ఈ భూమండలంపై అద్వైత మతాన్ని స్థాపించి సనాతన వేదాలను, సాంప్రదాయాలను పెంపొందించడంలో ప్రముఖ పాత్ర వహించారన్నారు. నడిచేదేవుడిగా కంచి పరమాచార్య శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీస్వామివారు, ఆయన


ఆదిశంకరాచార్య భారీ విగ్రహం ఏర్పాటు

శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి

స్వామీజీలను దర్శించుకున్న ఎంపీ, ఎమ్మెల్యే

ఒకే వేదికపై నలుగురు స్వామీజీలు..

అనంతరం శ్రీ జయేంద్ర సరస్వతీస్వామివారు ప్రస్తుత పీఠాధిపతులు శ్రీ జగద్గురు విజయేంద్రసరస్వతి స్వామివార్ల ఆధ్వర్యంలో ధర్మ పరిరక్షణకు ఎన్నో చర్యలు తీసుకుంటున్నారన్నారు. తెలంగాణా, రాయలసీమ తదితర ప్రాంతాల్లో విజయేంద్ర స్వామివారు పర్యటించి, వేదసీమగా భాసిల్లే ముక్కామలలో ఆయన ఆధ్వర్యంలో బ్రహ్మసత్రం జరగడం ప్రజల అదృష్టమన్నారు. ప్రస్తుత హిందూ సమాజంలో నేడు కూడా హైందవధర్మం, సనాతనసాంప్రదాయాలు కొనసాగుతున్నాయంటే శంకరాచార్యులవారి అనుగ్రహమేనన్నారు. తనకు చిన్నితనం నుండి కంచి కామకోటిపీఠం అంటే ఎనలేని మక్కువని, చంద్రశేఖరేంద్ర మహాస్వామివారు సాక్షాత్తూ ఆదిశంకరాచార్యులేనన్నారు. విశాఖ శారదాపీఠంలో కంచి కామకోటి పీఠాధిపతులు గతంలో రెండు పర్యాయాలు పర్యటించారన్నారు. నాస్తిక తత్వం పెచ్చుమీరకుండా శంకరాచార్యులు అద్వైతమతం ద్వారా భారతీయ సంస్కృతి సంప్రదాయాలను, సనాతనధర్మాలను పునరుజ్జీవింప చేశారన్నారు. నేటికి ఆయన సూచించిన మార్గంలోనే భారతదేశంలో అద్వైత సిద్ధాంతం కొనసాగుతోందన్నారు. వానప్రస్థంలోనికి అడుగుపెడుతున్న వృద్ధుల కోసం ఆశ్రమం, వేద, వేదాంత, పురాణపరమైన ధర్మ సందేహాల నివృత్తికి తమ పీఠం ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక కోర్సు ప్రవేశపెట్టే ఆలోచన ఉందని స్వరూపానందేంద్ర స్వామి తెలపడంతో, శ్రీ విజయేంద్ర సరస్వతీస్వామివారు ఆమోదం తెలిపారు. అనంతరం శ్రీ విజయేంద్రసరస్వతీ స్వామివారిని స్వరూపానందేంద్రస్వామిని, విద్యానంద భారతిస్వామిని ఘనంగా సత్కరించారు. దువ్వూరి లక్ష్మీనారాయణ సోమయాజులుగారు, వారి కుటుంబసభ్యులు, భక్తులు విజయేంద్రసరస్వతీ స్వామివారికి పుష్పాభిషేకం చేశారు. అంతకుముందు మహామహోపాధ్యాయ పండితులను ఘనంగా సత్కరించారు.

### స్వామీజీలను దర్శించుకున్న ఎంపీ, ఎమ్మెల్యే

ముక్కామల గ్రామంలో జరుగుతున్న బ్రహ్మసత్రాన్ని అమలాపురం పార్లమెంట్ సభ్యురాలు చింతా అనూరాధ, పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబులు జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామివారు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి, శ్రీ విద్యానంద భారతీసరస్వతీస్వామి, శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతిస్వామివార్లను దర్శించుకుని ఆశీస్సులు పొందారు.

### ఒకే వేదికపై నలుగురు స్వామిజీలు - పులకించిన భక్తులు

ముక్కామలలో జరుగుతున్న బ్రహ్మసత్రం మహోత్సవానికి గురువారం ఒకే వేదికపై నలుగురు స్వామివార్లు దర్శనమివ్వటంతో ఆధ్యాత్మిక శోభతో ముక్కామలలోని భక్త జనం పులకించిపోయారు. తమ జీవితంలో ఒకేసారి నలుగురు స్వామివార్లను దర్శించుకోవడంతో తమ జన్మ ధన్యమైనదని భావిస్తున్నారు.



# మూకపంచశతి ఆర్యాశతకం

- బాలాత్రిపురసుందరి చిర్రావూరి

**పంచశరశాస్త్రబోధన పరమాచార్యేణ దృష్టిపాతేన ।**
**కాంచీసీమ్ని కుమారీ కాచన మోహయతి కామజేతారమ్ ॥ 5 ॥**

**భావం:–** ఒకానొక బాలిక పంచశరుడనగా మన్మథుడు అతని రూపమైన కామశాస్త్రమును బోధించుటకు పరమాచార్య రూపమైన తన కటాక్షముతో కామారి ఐన ఈశ్వరుని మోహింపజేయుచున్నది.

**బాలమనోజ్ఞ:–** ఇక్కడ కామాక్షీ నామమును ఈవిధంగా వర్ణిస్తున్నారు– కాంచీపురమున కుమారీ రూపంలో ఉన్న కామాక్షీదేవి తన కంటిచూపులతోనే మూడవపురుషార్థమైన కామమును సిద్ధింపజేస్తోంది. తన దృక్కులతో భక్తుల కోరికలను సిద్ధింపజేస్తూ, కాముని జయించినవాడైనప్పటికీ ఈశ్వరుని మోహింపజేస్తోందిట. కామశాస్త్రమనగా మన్మథోపజ్ఞగా ఉన్న కాదివిద్య. దీనిని మొదట ఈశ్వరునికి ఉపదేశించి పరమాచార్యత్వాన్ని పొందినది ఆ తల్లి. ఆ తరువాత అమ్మవారి అనుగ్రహపాత్రుడైన హయగ్రీవుడు అగస్త్యులవారికి ఉపదేశించినాడని ఆ విధంగా కాదివిద్య లోకమున వ్యాప్తి చెందినది. (శ్రీ దోర్నాల విశ్వనాథ శర్మ గారి సారోల్లాసినీవ్యాఖ్యను అనుసరించి)

**పరయా కాంచీపురయా పర్వతపర్యాయపీనకుచభరయా ।**
**పరతంత్రా వయమనయా పంకజసబ్రహ్మచారిలోచనయా ॥ 6 ॥**

**భావం:–** అందరికంటే శ్రేష్ఠురాలైన, కాంచీపురాన్ని తన నగరిగా చేసుకుని యున్న, పర్వతములవలె ఎత్తైన వక్షోజసంపదకలిగిన, పద్మములకు సహాధ్యాయులైన కన్నులు కలిగిన ఆ కామాక్షీదేవికి మేము దాసులము.

**బాలమనోజ్ఞ:–** పరము అంటే దీనికంటే మించినది ఇంకేమీ లేదని. పరమాత్మ స్త్రీపుంభేదం లేనివాడు. అలాగే ఉన్నవాడు కూడా సగుణోపాసనలో. ఈ తల్లి అందరికంటే పరమమైనదట అందుకే పరమేశ్వరి. పుంభావనతో చూస్తే పరమేశ్వరుడు. అందువలననే 'పరయా' అని అన్నారు మూకశంకరులు. కాంచీపురానికి, కామాక్షీదేవికి అభేదమనిపిస్తుంది 'కాంచీపురయా' అనే పదప్రయోగంతో. తల్లి ఏవిధంగానైతే తన స్తన్యాన్నిచ్చి తన బిడ్డ ఆకలిని తీర్చాలని అనుకుంటుందో అలాగే జగత్తులోని ప్రాణులన్నింటికీ తన అమృతధారలను అందించటానికి సిద్ధంగా ఉంటుందట ఆ తల్లి అందుకే 'పర్వతపర్యాయపీనకుచభరా' అని అన్నారు. అటువంటి ఆ తల్లికి దాసులమైన మాకు ఇక చింత గానీ, భయము గానీ ఏమున్నది?

JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA

॥श्रीगुरुभ्यो नमः ॥
॥श्रीचन्द्रमौलीश्वराय नमः ॥

||Sri Chandramouleeswaraya Namaha||

## SHRI KANCHI KAMAKOTI PEETAM

## JAGADGURU SRI SHANKARACHARYA SWAMIGAL SHRIMATAM SAMSTHANAM



# Visesha Pujas at Shrimatam in Dec. 2022

| | |
|---|---|
| 5th Dec., Mon. | Pradosha Puja |
| 7th Dec., Wed. | Pournami Puja, Karthigai Deepam |
| 17th Dec., Sat. | Dhanur Maasya Puja Begins |
| 20th Dec., Tue. | Hh Sri Chandrasekharendra Saraswathi Mahaswamigal Paramaguru Aradhana |
| 21st Dec., Wed. | Makaraayana Punyakaalam, Pradosha Puja |
| 23rd Dec., Fri. | Hanumath Jayanti |
| Rathotsavams | 21st Dec.(Anusham), 23rd Dec. (Moolam), 26th Dec.(Avittam), 25th Dec.(Uthradam) |

## Camp Details

| | | |
|---|---|---|
| 24th Nov. to 10th Dec. | Peruru | Sri Mantha Satyanarayana, 9-60, Higher Street, Peruru |
| 11th to 15th Dec. | Gangalakurru | Sri Jayanti Bhaskara Subramanyam Garu, Gangalakurru, Ambajipeta Mandal |
| 16th to 24th Dec. | Kovvuru | Samskruta Patasala, Andhra Geervana Vidyapeetam,Opposite to RDO office, Kovvur |

JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA

JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA

SRI CHANDRAMOULEESWARAYA NAMAHA



SHRI KANCHI KAMAKOTI PEETAM
JAGADGURU SHANKARACHARYA SWAMIGAL
SHRIMATAM SAMSTHANAM
1, SALAI STREET, KANCHIPURAM, TAMILNADU - 631502 INDIA

www.kamakoti.org

fb.me/srikamakoti

youtube.com/kanchimath

twitter.com/kanchimatham

instagram.com/kanchimutt

Koo

koo @kamakoti

www.kamakoti.tv

www.kanchimuttseva.org

ESEVA PORTAL

for Online Puja Bookings & Contributions


JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA



భవ ఏవ భవానితి మే నితరాం సమజాయత చేతసి కౌతుకితా ।
మమ వారయ మోహ మహాజలధిం భవ శంకర దేశిక మే శరణమ్ ॥